# ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము

మాన్ సోదరుడా, నీకు వందనములు. నీవు ఒక సోదరుని తెచ్చుట నేను చూశాను. ప్రభువు నిన్ను దీవించును గాక. “అన్నీ సాధ్యమే, కేవలము నమ్ముము.” మనము ప్రార్థన చేసుకొందాము.

ఓ, దేవా! ఈ రాత్రి మా హృదయ వాంఛ కేవలము నమ్ముటయే. ఈ రాత్రి మేము ఇక్కడ ఆలయములో కూడియుండగా, సూర్యుడు పశ్చిమాన అస్తమిస్తున్నాడు, కాలముపై సూర్యుడు కూడా ఎంత దగ్గరగా కనిపించుచున్నాడో మమ్ములను గ్రహింపనిమ్ము. అది సమాప్తమగుచున్నది. పగలు చాలా గడిచియున్నది. ఒకసారి మాకు గుర్తున్నది, పగలు చాలా గడిచిన తరువాత, ఇద్దరు యాత్రికులతో నీవు బస చేయటానికి వచ్చావు. మొదట తప్పక క్రీస్తు శ్రమ నొందవలెనని, ఇవన్నియూ జరుగవలెనని, నీ వాక్యమును వివరించుట ద్వారా, వారు దానిని చూడనిచ్చి, నిన్ను నీవు వారికి కనపర్చుకొన్నావు.

2 కాబట్టి పగలు చాలా గడచియుండగా, నీవు మా గృహములలోనికి వచ్చి, మాకు వాక్యమును వివరించండి. ప్రభువా, దానిని మేము నీ నుండి ఒక దాచబడిన ధనముగా, మా హృదయములలో ఒక వరముగా దానిని పట్టుకొని యుండాలని, మేము ప్రార్థిస్తాము. దాని పై ఎన్నడూ మేము అడుగు వేయకుందుము గాక, మా హృదయములన్నిటితో మేము దానిని ఎల్లప్పుడూ గౌరవించుదుము గాక.

3 ఈ ఉదయకాల సమయములో ఆసుపత్రిలో ఉన్నవారి కోసం మీరు చేసిన దానికి మేము మీకు వందనాలు చెల్లిస్తున్నాము, మరియు సహోదరుడు కాప్స్ కొరకు మీరు చేసిన దానికి బట్టి, చిన్న బాలుడు పరుండియుండి, సుమారు చనిపోయే స్థితిలోయున్నప్పుడు మీరు బాగుచేయడం వలన ఇప్పుడతడు ఈ యొక్క రాత్రి సభలో ఉన్నాడు. తండ్రి ఈ యొక్క అన్ని విషయాల కొరకు మేము మీకు ఎంతగా వందనాలు చెల్లించాలో కదా!

4 ప్రభువా! దయచేయుము, మేము నీకు ఎలా స్తుతిని చెల్లించాలో ఎరుగుదుముగాక. నీకు ఎలా స్తుతిని చెల్లించాలో తెలుసుకొనుట, అది మా గ్రహింపునకు అందదు. కానీ, ప్రభువా, మేము నిన్ను ప్రేమించుచున్నామని, కృతజ్ఞతా ఆనవాళ్లుగా మా హృదయములను స్వీకరించుము. మేము సరియైన దానిని చేయగోరుచున్నాము. మేము ఏమి చేయాలో మాకు చూపండి. యేసు నామములో మేము అడుగుచున్నాము. ఆమేన్!

మీరు కూర్చొన వచ్చును.

5 ఈ రాత్రి ఇక్కడ గొప్పగా క్రిక్కిరిసిపోయిన సంఘమునకు, టెలిఫోనులలో యున్న దేశ మంతటికి శుభసాయంకాలము. వారు మరలా ఈ రాత్రి మనతో అనుసంధానమై యున్నారని వారు చెప్పారు.

నా భార్య లోన వినుచున్నదని నేను నమ్ముతాను. నేను ఆమెను పిలుచుట కుదరలేదు. కాబట్టి ఈ కూటము తరువాత నేను ఆమెను పిలవబోవుచున్నాను.

6 మనకు ఈ ఉదయమునొక గమనిక ఉన్నది, అదేమనగా సోదరుడు జాక్సన్ తండ్రి, ఎంతో దయనీయ స్థితిలోయుండగా, ఆయన ఆరోగ్యంలో మంచి ప్రగతి వచ్చింది, రేపు అతడు ఇంటికి చేరుకొనవచ్చును.

7 సోదరుడు కాప్స్' యొక్క చిన్న బిడ్డ, మొన్న రాత్రి అతడు నన్ను పిలిచాడు. ఇక్కడ సోదరుడు కాప్స్ యున్నాడో లేదో నాకు తెలియదు. కాని అతని చిన్న బిడ్డ ఎంతో రోగిగా యున్నాడు.

యోసేపు మరియు నేను, నా ఇరవై రెండు తుపాకీని సిద్ధము చేస్తూ, పేల్చే ప్రయత్నములో యున్నాము. అదంతా గతవారమని నేను మీకు చెప్పాను. అతడు నిజముగా ఒక నిజమైన దెబ్బను కొట్టాడు. కాబట్టి అతడు ఏమి చేశాడో, గారీ మరియు లారీ కి చెప్పి దానిని నిశ్చయించుకొనగోరాడు---అతడు నాతో అన్నాడు, తిరిగి వస్తూ--- నేనన్నాను, "నీవు తప్పక దానిని గూర్చి సోదరుడు జెనె, నార్మన్ కు చెప్పాలి."

అతడన్నాడు, "ఆగి మొదటగా బిల్లీకి చెప్పు," అతని సోదరుడు.

అతడు ఎలాటి మంచి గురి దెబ్బలు కొట్టాడో, అతనికి చూపిన తరువాత, అతడన్నాడు, ఇప్పుడు "నా పాదములను దూరముగా యుంచుతాను," చూడండి?

8 మేము అక్కడకు వెళ్ళగానే, ఎందుకో, ఫోను మ్రోగింది, బిల్లీ అడుగుటకు పరుగెత్తాడు, నేనన్నాను, "అది ఒక రోగి యొక్క పిలుపుకావచ్చు." మేము లోపలికి వెళ్ళగానే, అది సోదరుడు కాప్స్. ఈ చిన్న కుర్రవాడు ప్రేవుల వాపుతో బాధపడుచుండెను. అతడు జీవించుటకు ఒక చిన్న ఛాయయేయున్నది. ప్రభువు అతనిని స్వస్థపరిచాడు. మొన్నటి రాత్రి అతడు ఒక విధమైన నొప్పితో బాధపడుచున్నాడని, శ్రీమతి ఉడ్ నాకు చెప్పింది. మేము హడావుడిగా వెళుతున్నాము. నేనన్నాను. "శ్రీమతి ఉడ్, ఇప్పుడు ఎంతో ఆలస్యమైంది, పది గంటలు కావస్తుంది. హాస్పిటల్ నొద్ద వారు నన్ను లోనికి వెళ్ళనిస్తారా, అని నా సందేహము." నేనన్నాను. "నేను తలుపు వేసి ఇంటి పైకి వెళ్తున్నాను." నేను పైకి వెళ్ళి ప్రార్థించాను. ఆ పిల్లవాడు ఈ రాత్రి శ్రోతలలో యున్నాడని వారు చెప్పారు. దానిని బట్టి మనము ఎంతో కృతజ్ఞులము, మనము వందనస్తులము.

9 ఇప్పుడు మనము దానిని పట్టుకొని యున్నాము. మనము ఇంకా వినలేదు. లియో మెర్సియర్ మరియు సహోదరి మెర్సియర్ లోపట వినుచున్నట్లయితే మీ తండ్రి యొద్దనుండి మేము ఇంకా ఏమియు సమాచారమును వినలేదు. అతడు ఎలాయున్నాడో కొద్ది సేపటిలో మనము వింటామని నా నిరీక్షణ. అతడు బాగుగానే యుంటాడని నాకు దరిదాపుగా నిశ్చయత యున్నది. దేవుడు ఆ ప్రియమైన వ్యక్తి పట్ల శ్రద్ధ వహిస్తాడని, ఆ వృద్ధ పరిశుద్ధుడు, వృద్ధుడైన సువార్త సేవక సైనికుడు, కాబట్టి మనము సర్వశక్తుడైన దేవునిని నమ్ముచున్నాము.

10 ఇప్పుడు, ఓ, ఎన్నో పనులు చేయవలసిన అవసరతయున్నది. ఇలాంటి కొద్ది సమయములో దానిని చేయుట, కాబట్టి మనము ప్రభువు కొరకు ఏమి చేయగలమో మన ప్రయత్నములన్నీ ఏకము చేద్దాము.

11 నేను కొంచెము పెందలకాడ వస్తాను. నాకు అంత ఎక్కువుగా బాగుండలేదు. నేను అలసి పోయాను, నిజముగా అలసిపోయాను, ఈ మధ్యాహ్నము పరుండియున్నాను. ఇంకా నా రాత్రి భోజనాన్ని కూడా తినలేదు. కాబట్టి నేను వెళ్లి, మధ్యాహ్నమంతా పండుకొనియున్నాను. నాకు బాగుండలేదు, కాబట్టి పండుకొన్నాను. తరువాత లేచి ప్రార్థించాను. నాకు మంచిగా అనిపించింది. లేచి నా బట్టలు వేసుకొని, సంఘమునకు వచ్చాను.

12 కాబట్టి, మన ప్రయాసలను ఏకముగా ఆయన దీవిస్తాడని, దేశము ఈ వైపు నుండి ఆ వైపువరకు, ఈ క్రీస్తు శరీరము యొక్క భాగమును ఏకము చేయుటకు ప్రయత్నించుచుండగా, ప్రభువైన యేసును ఇప్పుడు మనము నమ్ముచున్నాము, ఆయన గొర్రెలను మేపుటకు నాకు హక్కు ఈయబడి యున్నది. గొర్రెలకు సరియైన ఆహారమును ఇచ్చుటకు, నేను ఎరిగినంత వరకు శ్రేష్ఠమైన దానిని మాత్రమే చేస్తాను.

నేను ఆ ఘడియ కొరకు ఆశతో ఎదురు చూస్తాను, అక్కడ మనము ఒక్క స్థలములో సమాజముగా కూడి, ఆ ఏడు తెగుళ్ళను, ఆ ఏడు కడపటి పాత్రలను మనము బోధింపగలము. అవన్నియూ తిన్నగా ఒక గత్తివలె సంభవిస్తాయి. ఆ కారణమును బట్టియే, అది ఒక వారమును, పది దినముల కంటె ఎక్కువ తీసుకొంటుంది. మనము చేయకలిగినట్లైతే అది ఒకే ఒక కూటము గుండా, దాని గుండా వెళ్ళుటకు పడుతుంది. అది చాలా సమృద్ధిగా యుంటుందని అనుకొంటాను.

13 ఇప్పుడు, మీలో అనేక మంది దూరము ప్రయాణము చేయాలి. నేను బయట చూసినపుడు, కొన్ని క్షణముల క్రితము, టుసాన్లోని జనులను గమనించాను. శ్రీమతి సాల్మన్, సహోదరుడు ఫ్రెడ్ రాత్రంతా ప్రయాణము చేసి వచ్చుట నేను చూస్తాను. సోదరుడు డాన్ రడ్డెల్ ఆయన ప్రక్కన వెనుక కూర్చొనుటను నేను చూస్తాను. సోదరుడు డాన్ను లోపల చూచుట సంతోషము. జూనియర్, జూనియర్ ఇక్కడ యున్నాడా లేక సంఘమునొద్దయున్నాడా? ఈ రాత్రి వారు సంఘము నొద్ద ఫోనుల మీద యున్నారని నేను ఊహిస్తాను.

కాబట్టి, సోదరులైన మీ అందరు, ఈ రాత్రి మీరు మాతో యుండుట చాలా సంతోషము, మనము ప్రభువునందు నమ్మికయుంచుచున్నాము, ఒక దినమున మన యొక్క జీవిత దినము ముగించబడినపుడు, మన మర్త్యమైన జీవితపు వెలుగు మసకగా మారి, బయటకు వెళ్ళిపోవుచున్నప్పుడు, మనము ఏ అపాయమునకు భయపడము, ఏలయనగా దిగువగుండా...

14 ఆరిజోనాలోని ప్రెస్కాట్ నొద్ద, ఒకచిన్న రిపోర్టును నేను మీకు ఇస్తాను. సోదరుడు కాగిన్స్, హాస్పిటల్ నుండి విడుదల చేయబడినాడు. కాబట్టి దాని కొరకు మనము ఎంతో కృతజ్ఞులము. మంచిది, అది చక్కగా యుంది. కాబట్టి దానిని బట్టి మనము ఎంతో కృతజ్ఞులము. సహోదరి మెర్సీయర్, నీ తండ్రి ఇప్పుడు కుదుట పడుచున్నాడు. మనము ప్రార్థించిన తరువాత, అతడు బాగవుతాడని నేను భావించాను. కాబట్టి దాని కొరకు మనము ఎంతో కృతజ్ఞులము, మన సోదరుడు ఇప్పుడు బాగున్నాడు, చక్కగా ఉండబోతున్నాడు. కాబట్టి ఈ కార్యములన్నిటి కొరకు మనము ప్రభువుకు వందనము చెల్లిద్దాము.

15 ఇక్కడయున్న ఒక ప్రియమైన సోదరుడు, గత రాత్రి ఒక మనవిని కలిగియున్నాడు, ఈ రోజు అతడు మనతో ఉండకపోవచ్చని నేను ఊహిస్తాను. కెంటక్కీ నుండి ఒక సోదరుడు, తన కుమార్తెను గూర్చి నన్ను పిలిచాడు. ప్రియమైన కుటుంబము, వీపు మీద నున్న కాన్సర్ ను బట్టి ఆ యవ్వన తల్లి, ఆ పాపకు ఆపరేషన్ జరుగబోతున్నది. కాబట్టి ఈ యవ్వన స్త్రీని దేవుడు విడిపించాలని మనము ప్రార్థన చేద్దాము. ఆయన విడిపిస్తాడని నేను నమ్ముతాను, మనము కేవలము...

సమాజము, మనమందరము ఏకముగా, అందరము కలసి ఈ ప్రజల కొరకు ప్రార్థన చేద్దాము. ఒక భాగముగా, అదే మనము తప్పక చేయాలి.

16 దినములు ఎంతో దగ్గరగా ఎంతో దగ్గర పడుచుండగా, మార్గము ఇరుకుగా మారుచుండగా, మనమును ఏకముగా దగ్గరవ్వాలి. మై, మనము తప్పక ఒక్కటిగా, ఒక్క శరీరముగా యుండాలి. ఆ దినము సమీపించుట మనము చూచుచుండగా, మనము దగ్గరగా ఇంకా దగ్గరగా ఒకరితో ఒకరము అతకబడిన వారమై, మన భేదములు ఒకరి పాపములు ఒకరు మర్చిపోయి, మనము తప్పక కలసినడవాలి. మనమందరము ఒకే మనస్సుతో ఒకే హృదయముతో, ఏకముగా మనము సమాజముగా కూడాలి. ఒక సోదరుడు గాని, ఒక సహోదరిగాని మార్గము నుండి ప్రక్కకు వెళ్ళితే, ఏ మార్గములో నైనా, ఆ వ్యక్తి కొరకు ప్రార్థించుట తప్ప మరి ఏమియు చేయవద్దు, ప్రేమతో ఎల్లప్పుడూ ఒకరిని ఒకరు లెక్క లోనికి తీసుకొందాము. మీలో ఒక్కరిని కూడా ఎన్నడూ దూరముగా

వెళ్ళిపోనియ్యవద్దు. ఏకముగా నిలిచియుండండి. మీరు అలా చేయగలినట్లయితే, ఎడతెగకుండా, ఎల్లవేళలా దానికి మరి ఎక్కువ కలపండి.

17 నెవిల్ సోదరుడా, సోదరుడు రిట్జు గూర్చి నేను నీ యొక్క మనవిని కలిగియున్నాను, అక్కడ కూర్చొన్న జార్జిరిట్, ఇక్కడ సోదరుడు రిట్ మరియు సహోదరి రిట్జు బట్టి మనము సంతోషిస్తాము...చిన్న ఎడిత్, నేను...ఒక రోజున మేము వచ్చినపుడు, ఒక చిన్న జ్ఞాపకార్థకూటమును మేము ఇక్కడ కలిగియుండాలను కొనుచున్నాము.

ఆమె వెళ్ళిపోయినపుడు, ఎడిత్ కొరకు నేను వెళ్ళలేదు. అయితే రిట్ సహోదరీ, కొన్ని సంవత్సరముల క్రితము ఆమెకు వచ్చిన కల, నీకు గుర్తున్నదా. ఆమె వెళ్ళిపోయినప్పుడు, ఎడిత్ కొరకు నేను వెళ్ళలేదు. అప్పుడే నేను నీకు చెప్పాను, నేనన్నాను, "చిన్న ఎడిత్, మనతో ఎక్కువ కాలము ఉండదు." కారణము ఆమె వెళ్ళిపోవుచున్నదని, ఆమె కల ద్వారా, ప్రభువు ఇది వరకే చెప్పియున్నాడు. ఆమె దేవునిని కలుసుకొనుటకు వెళ్ళుచున్నదని, ఆ కల అనువాదమును నేను కలిగియున్నాను. దరిదాపుగా రెండు సంవత్సరముల తరువాత, ఆమె దేవుని కలుసుకొనుటకు వెళ్ళింది. మర్త్యత మరియు అమర్త్యత మధ్య, ఇప్పుడు ఆమె తల్లి మరియు తండ్రి వేరు చేయుగీతను దాటుట కొరకు కనిపెట్టుచున్నది.

18 దేవుడు మిమ్మును దీవించునుగాక. సాధ్యమైతే వెంటనే మిమ్మును చూచుటకు ప్రయత్నము చేస్తాను. కాబట్టి ప్రభువు మీతో యుండును గాక: షల్ బై, ప్రతిఒక్కరూ...ఈ ఉదయమున నేను షల్ బైని చూశాననుకొంటాను. నాకు తెలియదు.

ఈ పైనిక్కడ మీరు తేటగా చూడలేరు; ఇంత క్రిందగా కప్పుయున్నది, ఆ విధముగా వెలుగును దానిపైకి చిమ్ముతుంది. మీరు స్థలములను, ప్రజలను బాగుగా చూడలేరు.

19 తిన్నగా వర్తమానము లోనికి వెళదాము. ఈ వర్తమానములో సంఖ్యాకాండము 19:9 నుండి మరియు ఎఫెసీ 5:26 నుండి నేను చదువగోరుదును. మీరు ఈ అంశములను వ్రాసుకొనగోరినట్లయితే, ఎందుకు, మీరు వ్రాసి కొనవచ్చును.

20 ఇప్పుడు గుర్తుంచుకోండి, ఇది టేపు చేయబడుచున్నది...నాకు తెలియదు. నేను ఎవరినీ చూడలేక పోవు చున్నాను. అవును, రికార్డింగ్ గదిలో అక్కడ సోదరుడు, టెర్రీని నేను చూస్తాను. ఇది రికార్డు చేయబడుచున్నది. ఏ స్థలములో, ఏ సమయములో, ఏ సేవకులను ఉద్దేశించి, మీ ఉపదేశములను అగౌరవముగా చేయుటకు ఇది ఉద్దేశించబడలేదు. ఇది కనీసము మీ గొర్రెలకు ఉద్దేశింపబడలేదు. ఈ వర్తమానము, ఇతర వర్తమానములన్నీ, నేను మాట్లాడే అన్నీ నా సంఘమును ఉద్దేశించినవైయున్నవి. మీరు దానిని స్వీకరిస్తే తప్ప, అవి మీ సంఘమునకు కాదు. కాని అవి ఇక్కడ యున్న ప్రజలను ఉద్దేశించినవైయున్నవి.

21 ప్రజలు ఈ టేపులు కొంటారు. ప్రపంచమంతటా ప్రజలు వీటిని కొని వింటారు. అనేకసార్లు మాకు వ్రాస్తారు. వారు ఒక సంఘంలో సభ్యులై యున్నట్లయితే, నేను ఎల్లప్పుడు వారిని, "మీ సంఘకాపరిని సంప్రదించండి, అని సూచిస్తాను.

22 ఇప్పుడు, సంఘకాపరి, నేను ఈ విషయములను నా సంఘమునకు మాత్రమే చెప్పుచున్నానని, మీరు తెలుసుకోవాలని నేను కోరుచున్నాను. దానిని చేయుటకు నాకు హక్కు యున్నది, ఏలయనగా ఈ గొర్రెలను కాయుటకు పరిశుద్ధాత్మ ద్వారా నేను నియమించబడియున్నాను. అది వచ్చుచున్న మార్గములో, అది సత్యమని నేను తలంచిన దానిని వారికి చెప్పకపోయినట్లయితే నాకు శ్రమ. అయితే ఇది లోకమునకు కాదు లేక మిగిలిన సంఘములకు కాదు. దేవుడు నిన్ను ఏది చేయమని చెపుతాడో అది మీరు చేయండి. నేను మీ కొరకు జవాబు చెప్పలేను లేక మీరు నా కొరకు జవాబు చెప్పలేరు. కాని తప్పక మన సేవ కొరకు ఒక్కొక్కరు దేవుని ముందు జవాబు ఇవ్వాలి. అందుచేత, నేను నా సేవ కొరకు జవాబు చెప్పవలసి యున్నట్లయితే, అది నాకు బయలు పర్చబడిన

మార్గములో, నేను దానిని చూసిన మార్గములో, నేను తప్పక దానిని బోధించాలి. కాబట్టి ఇప్పుడు అది తెలియబడాలి.

23 ఇప్పుడు సంఖ్యాకాండము 19:9, ఈ అంశమును, ఈ లేఖనమును నేను చదువగోరుచున్నాను.

*మరియు పవిత్రుడైన యొకడు ఆ పెయ్య యొక్క భస్మమును పోగుచేసి పాళెము వెలుపలను పవిత్రస్థలమందు ఉంచవలెను. పాపపరిహార జలముగా ఇశ్రాయేలీయుల సమాజమునకు...(ఇప్పుడు చూడండి) దాని భద్రము చేయవలెను; అది పాప పరిహారార్థాబలి.*

24 ఇప్పుడు గమనించండి, ప్రతి ఒక్కరికి కాదు, "ఇశ్రాయేలీయుల సమాజమునకు; పాపపరిహార జలము."

ఇప్పుడు ఎఫెసీ, 5వ అధ్యాయము 22వ వచనము ప్రారంభము నుండి.

*భార్యలారా, ప్రభువునకు వలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి.*

*క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున భర్తయు భార్యకు శిరస్సైయున్నాడు.*

*సంఘము క్రీస్తునకు లోబడినట్లుగా భార్యలు కూడా ప్రతి విషయములోను తమ భర్తలకు లోబడవలెను. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు.*

*భర్తలారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, దాని కొరకు తన్నుతాను అప్పగించుకొనెను.*

ఇప్పుడు, దీనినే నేను చెప్పాలనుకొనుచున్నాను.

*ఆయన తన వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్ర పరచి.*

25 ఇప్పుడు, నేను ఒక అంశముగా తప్పక పిలువగోరినట్లయితే, ఈ రాత్రి ఇది చిన్న అంశము. ఇక్కడ యున్న ప్రజలు, టెలిఫోనులతో కూడా కలుపబడినవారు, ఇది ఒక విధముగా దైవదూషణగా తలంచి, అగౌరవముగా దీనిని భావించరని నా నమ్మకము. అయినను, ఇలాంటి ఒక అంశమును తీసుకొనుట అది దైవదూషణగా వినబడుతుంది. ఈ రాత్రి నేను ఉపయోగించుచున్న అంశము: *ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము.* ఏలయనగా పొగత్రాగుటను వ్యతిరేకించే ఒక సేవకుడు, అలాటి అంశమును తీసుకొనుట, చాలా తీవ్రమైన భావములు కలిగిన వ్యక్తిగా వినపడుతుంది. *ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోతసాధనము.* అది ఏమి సంభవించిందంటే, మొన్న ఉదయమున నేను ఉడుతల వేటకు వెళ్ళాను.

26 బయట రేడియోలో వినుచున్నవారు, ఆకాశవాణి ద్వారా లేక టెలిఫోను తరంగము ద్వారా వినుచున్న వారు, నేను నా అంశమును ప్రకటించినపుడు, ఈ సంఘము యొక్క ముఖ భావనను చూసి, దానిని బట్టి మీరు నవ్వియుంటారు. *ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము.*

27 మంచిది, అదంతయూ ప్రభువు యొక్క దూతలు నాకు ప్రత్యక్షమైనపుడు సంభవించింది. మరియు ఉడుతలు ఉనికిలోనికి పిలువబడినాయి. అది సంభవించినపుడు మీ అందరికి తెలుసు. ఒక ఉదయమున సూర్యోదయమునకు ముందు వేటకు వెళుతూ...ఏడు సంఘకాలములు బోధించక ముందు, నేనుయింకా కొండపై నిలబడి యున్నాను. అక్కడ నిలబడ్డాను...దరిదాపుగా నాలుగు గంటల సమయములో ఉదయమున సూర్యుడు పైకి వస్తున్నాడు. అసాధారణమైనది, ఆ వెలుగును నేను చూశాను. చుట్టూ చూశాను, ఆ కొండ శిఖరముపై అక్కడ ఏడు సువర్ణ దీపస్తంభములు

నిలబడియున్నాయి. ఒక ఇంద్రధనుస్సు వలె ఆ గొట్టముల గుండా వాటికి సరఫరా చేయుచు పైకి వస్తున్నాయి.

28 దాని తరువాత వెంటనే యేసు మనకు ప్రత్యక్షమయ్యాడు. అప్పుడే తిన్నగా నేను ఒక స్వరమును విన్నాను. అది చెప్పింది, "పాత నిబంధనలో యున్న యెహోవాయే క్రొత్త నిబంధనలో యున్న యేసు," కొద్ది సేపటికి, ఆయన అక్కడ యున్నాడు, ఆ ఏడు సువర్ణ దీప స్తంభముల తరువాత ప్రత్యక్ష పర్చబడ్డాడు. అప్పుడు దానిని గమనించండి. ఆ అంశము మీలో ఎంతమందికి గుర్తున్నది? అది నా జేబులో పెట్టెలోయున్న తూటాలపై నేను దానిని వ్రాశాను. "పాత నిబంధనలో యున్న యెహోవాయే క్రొత్త నిబంధనలో యున్న యేసు," పరలోకమందున్న దేవునికి అది సత్యమని తెలుసు.

29 నేను ఆ స్థలమును దాటినపుడు, కొంచెము సేపటి తరువాత ఉడుతలను గూర్చి ఆయన నాకు ప్రత్యక్ష మయ్యాడు.

30 తరువాత నా మంచి స్నేహితుడైన జాక్ మూర్ ను, కొన్ని నెలల తరువాత అడగటానికి పిలిచాను; నేను ఏడు సంఘయుగములను బోధించుటకు ప్రారంభించినపుడు, ప్రకటన 1. ఆయన అంతా తెల్లగా, నిలబడియున్నాడు; ఆయన తల వెంట్రుకలు ఉన్ని వలె యున్నవి. ఎలా ఆయన ముప్పయిమూడు సంవత్సరముల వయస్సుగలవాడై, అంతా తెల్లగా యున్నాడు? సోదరుడు మూర్ ఎంతో చక్కని, నాగరికతగల క్రైస్తవ పెద్దమనిషి, మరియు వేధాంత పండితుడు, నేను ఎరిగిన వారిలో శ్రేష్టమైనవాడు; అతడన్నాడు, "బ్రాన్హాం సోదరుడా, అది మహిమపర్చబడిన స్థితిలో యున్న యేసు, ఇప్పుడు ఆ విధముగానే ఆయన కనపడుచున్నాడు." కాని అది నాతో గంట కొట్టలేదు. నేను ప్రార్థిస్తూనే యున్నాను. చివరకు ఒక దినమున...

31 నేను ఏడు సంఘకాలములు ప్రారంభించకముందు, నేను ఆ మొదటి అధ్యాయమును తిన్నగా వివరించాలనుకొన్నాను. ముప్పయి మూడు సంవత్సరముల వయస్సు గల మనిషి, అపొస్తలులు గుర్తించిన అదే శరీరములో పునరుత్థానుడైనాడు, ఆయన ఆలాగుండునని వారు ఎరిగియున్నారు. ఆయన ఎలా ఇప్పుడు ఎనభై లేక తొంభై సంవత్సరముల వయస్సుగలవాడై, హిమమంత తెల్లగా యున్న గొప్ప ముఖముతో గడ్డముతో ఎలా యుండగలడు?

32 నేను దానియేలు గ్రంథములో చదివియున్నాను...అక్కడ ఆయన వస్తాడు, "మహా వృద్ధుడొకడు కూర్చొండెను. ఆయన వెంట్రకలు ఉన్నివలె తెల్లగా యుండెను." అప్పుడు ఆ మహా వృద్ధుడెవరో నేను చూసియున్నాను. ఆయనే ఆ మహోన్నతమైన వృద్ధుడై యున్నాడు. నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు. అప్పుడు, అది ఒక గురుతైయున్నది, అలాగైతే.

ఎందుకు తెల్లగా ఉన్నివలెయున్నవి? ఒకసారి నేను ఆ పురాతన కాలములోని న్యాయాధిపతిని చూసిన, ఒక చిత్రమును గూర్చి పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడాడు. అప్పుడు నేను చరిత్రలోనికి వెళ్ళాను. బైబిలు చరిత్ర లోనికి మరియు వాటన్నింటిలోనికి, నేను దానిని కనుగొనుటకు తిరిగి వెళ్ళియున్నాను. ఆ పురాతన కాలములోని న్యాయాధిపతులు, ఇశ్రాయేలులోని ప్రధానయాజకుడు, తెల్లని ఉన్నిని పోలిన వెంట్రుకలను గడ్డమును కలిగియుండాలి, ఏలయనగా అతని మీద యున్న తెలుపు, సూచించునది ఏమనగా అతడు ఇశ్రాయేలులోని ఆ న్యాయాధిపతులలో అతడు మహోన్నతమైన అధికారి యైయున్నాడు.

ఈ రోజు సహితము, కొన్ని వందల సంవత్సరముల క్రితము, బహుశ రెండు మూడు వందల సంవత్సరముల క్రితము, బహుశా దాని తరువాత, ఇంగ్లీషు న్యాయాధిపతులందరూ, వారు ఎంత యవ్వనస్థులైనప్పటికి లేక వారు ఎంత వృద్ధులైనప్పటికి లెక్కకాదు. వారు తీర్పు చేయుటకు వెళ్ళినపుడు, వారు తెల్లని విగ్గును

ధరించేవారు; అది చూపునదేమనగా వారి మాటకు పైగా, ఆ రాజ్యములో, ఏ యితర అధికారములేదు. ఆ రాజ్యములో వారి మాటయే పరిపూర్ణము. వారు ఏమి చెపుతారో, అదంతా అంతే.

33 అప్పుడు, నేను దానిని చూశాను. ఆయన అక్కడ నిలబడి యున్నాడు, ఇంకనూ ఒక యవ్వనస్థుడు, కాని తెల్లని విగ్గును ధరించియున్నాడు. ఆయన సంపూర్ణమైన, మహోన్నతమైన అధిపతి యైయున్నాడు. ఆయన వాక్యమైయున్నాడు. ఆయన తెల్లని విగ్గును ధరించి యున్నాడు.

34 అప్పుడు, తరువాత మనము ప్రసంగము గుండా వెళ్ళినపుడు, పశ్చిమానికి వెళ్ళినపుడు, ఏడు ముద్రల కొరకు ప్రభువు యొక్క దూతలు ఆ బయట ప్రత్యక్షమయ్యారు. అది పైకి ఆకాశములోనికి వెళ్ళినది. (ఈ దేశమంతటా మనము దాని యొక్క చిత్రమును కలిగి యున్నాము.) అక్కడ ఆయన నిలబడియున్నాడు, ఇంకనూ ఆ మహోన్నతమైన అధికారముతో విగ్గును ధరించి, ఆయన సంఘమునకు, ఆయన శరీరమునకు శిరస్సైయున్నాడు. ఆయన వంటివాడు ఎక్కడా లేడు. సమస్తమూ ఆయన స్వయముగా చేసియున్నాడు. "సమస్తమూ ఆయన తన కొరకు చేసుకొన్నాడు, ఆయన లేకుండా ఏదియూ కలుగలేదు." "పరలోకమందును భూమి మీదను ఆయన సర్వాధికారమును కలిగియున్నాడు," మరియు సమస్తమూ ఆయనకు చెందియున్నవి. "మరియు ఆయన యందే దైవత్వము యొక్క సర్వపరిపూర్ణత నివశించియున్నది." "వాక్యము దేవుడైయుండెను మరియు శరీరధారియై మనమధ్య నివశించెను." ప్రవక్తలు మరియు జ్ఞానులందరూ మాట్లాడియున్న దానిని, సంపూర్ణ రక్షణ ప్రణాళిక యొక్క రహస్యమును ఆయనే బయలు పర్చాడు. ఆయన మాత్రమే విగ్గును ధరించిన వాడు, ఆయనే మహోన్నతమైన అధికారియై యున్నాడు.

35 మొన్నటి ఉదయమున నేను కొండమీద ఆగియున్నాను, అక్కడ నరకబడిన కొమ్మపై కొన్ని ఉడుతలున్నట్లు అనిపించింది. నేను కూర్చొనుట ప్రారంభించాను. ఒక్క క్షణములో పొదలు నా ప్రక్కగా తట్టినవి, అప్పుడు ఆ పొదలలో నుండి రెండు గుండ్లు పేల్చే మర తుపాకీతో, ఒక బలమైన మనిషి పొదల నుండి నడుచుకుంటూ వచ్చాడు. పగటి వెలుగులు నా నుండి వెళ్ళి పోయినంతగా భయమేసింది. నేను ముందుకు వెళ్ళి ప్రక్కకు ఒరిగాను. కదులుటకు నాకు భయము వేసింది. అతడు నన్ను కాల్చుతాడేమోనని భయపడ్డాను. పొదలు కదులుతున్నాయి, కాబట్టి నేను నెమ్మదిగా కూర్చొన్నాను.

36 ఒక ఉడుత కొండమీదుగా వెళ్ళుట ప్రారంభమైంది. అతడు రెండు మరలను మందు గుండుతో నింపాడు. కాబట్టి అతడు దానిని తప్పిపోయాడు, కాబట్టి ఉడుత కొండ క్రిందగా వెళ్ళిపోయింది. నేననుకొన్నాను, "ఇప్పుడు నేను దూరముగా వెళతాను; ఆ శబ్దమంతా తిరిగి తిరిగి వినపడుచున్నది. అతడు తన తుపాకి గుళ్ళను తీసివేశాడు."

నేను కొండ క్రిందగా వెళ్ళటం ప్రారంభించాను. ఒకటి నా ముందే పేల్చియున్నాడు. అది నన్ను ఈ ప్రక్కగా తిరుగునట్లు చేసింది. నేను ఈ వైపున ప్రారంభించి, మరొక దారిన క్రిందకు వెళ్ళాను, ఇరవై రెండు తుపాకీ పేలుట ప్రారంభమైంది. తూటాలు నా పైగా శబ్దము చేస్తున్నాయి. "నేను భయంకరమైన స్థలములో యున్నానని," అనుకొన్నాను.

37 కాబట్టి నేను చుట్టూ తిరిగి క్రిందకి వెళ్ళి, నది ప్రక్కగా వెళ్ళాను. నేననుకొన్నాను, "వారు వెళ్ళి పోయే వరకు నేను క్రిందకి వెళ్ళి దాక్కుంటాను, ఆ విధంగా బయటకు వెళ్ళిపోవచ్చు." ఆ దారి గుండా క్రిందకు వెళ్ళుచుండగా, నా కుడి వైపునకు చూడవలసినదిగా నా దృష్టి ఆకర్షించబడింది. నేను చూడగా, అక్కడ వారిలో ఒకరు పడవేసిన, ఖాళీ సిగరెట్టు పెట్టె యున్నది, ఆ పొదల గుండా ఉడుతలు పరుగెత్తుచుండగా, వారును పరుగెత్తు చుండిరి.

38 నేను ఆ నిర్ణీతమైన సిగరెట్టు పెట్టెని ఏరుకొన్నాను---మీరు నన్ను మన్నించండి, నేను ఎన్నడునూ దానిని ఏరుకొనలేదు. దాని వైపు చూశాను. ఏలయనగా ప్రారంభము

నుండియే వాటి వాసన నాకు ఇష్టము లేదు, నేను దానిని 'ఏరుకొనను. నేను దాని మీద చూడగా, అది ఒక నిర్ణీతమైన పొగాకు కంపెనీ అని నేను ఊహిస్తాను, నేను తప్పక వారి పేరు పిలువకూడదు, కాని మీకు తెలుసు. దాని మీద ఇలా వ్రాయబడింది, "ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము, మరియు ఒక పొగత్రాగే మనిషి యొక్క రుచి."

నేను దాని వైపు చూసి, నేననుకొన్నాను, "ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమా?" నేను తలంచాను, "ఒక మనిషి ఏ మాత్రమైనా ఆలోచిస్తే, అతడు ఏ మాత్రము పొగ త్రాగడు. అది ఎలా 'ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనముగా యుంటుంది'? ఒక ఆలోచించే మనిషి ఏ మాత్రము పొగత్రాగడు." మంచిది.

39 ఇప్పుడు, నేను అనుకొన్నాను, "అది ఎంత మోసకరముగా యున్నది." ఆ పొగాకు కంపెనీలు అమెరికా వారివిగా యుండవలసియున్నవి. ఓ, మనము మన యొక్క యుక్తి కొరకు జీవిస్తున్నాము, మనకు ఒకరిపట్ల ఒకరికి ఏమైనా దయ యున్నట్లయితే, మనము ఒకరి కొరకు ఒకరు సహాయము చేసుకొంటాము. ఎంత వేషధారణ! నేను ఆ కంపెనీ యొక్క పేరు పిలవని కారణమేమనగా, నేను వారిని గూర్చి కొన్ని చెడ్డ సంగతులను కలిగియున్నాను. సొమ్ము చేసుకోవడానికి, ఎవరైనా ఎంత వేషధారణగా వుంటారు?

40 ఒక ఆలోచించే మనిషి ఏ మాత్రము పొగ త్రాగడు. కాని అమెరికా ప్రజలు దానికి పడిపోతారు; అది చాలా అద్భుతము అని వారు భావిస్తారు.

41 ఇప్పుడు చూడు, నీవు ఎవరినైనా అడుగు, శాస్త్రజ్ఞులు...తారు లేకుండా నీకు పొగరాదు. కొంచెం పొగ రావాలన్నా, అది తారు గుండానే వస్తుంది. నీకు పొగ బాగా రాక పోయినట్లయితే, నీకు తారు ఏమీ రాదు, నీవు ఏమీ పొందుట లేదు. నీవు దృడముగాయున్న దంటునుండి లాగు కొను చున్నావు. అయితే నీకు ఏ మాత్రమైనా పొగవస్తున్నంతవరకు, నీవు కాన్సర్ ను, నికొటిన్ ను లాగుకొనుచున్నావు.

42 గత సంవత్సరము లేక అంతకు ముందు సంవత్సరము, మీరు ప్రపంచ ప్రదర్శనలో యుండి యుంటే, యుల్ బ్రైనర్ మరియు వారందరూ ప్రదర్శనలు చూపించియున్నారు, వారు ఒక సిగరెట్టును తీసికొని దేనిలోనో వేసి, దానిని ఒక చలువరాయి ముక్క గుండా తీయుటను మీరు చూశారు. ఆ వైద్యుడు దూదిని తీసుకొని, దాని మీదుగా రుద్ది, దాని నుండి నికొటిన్ తీసి, దానిని ఒక తెల్లని ఎలుక వీపు మీద రుద్ది, దానిని పంజరములో పెట్టారు. ప్రతి ఏడు రోజులకు వారు దానిని బయటకు తీసారు. ఆ ఎలుక పూర్తిగా కాన్సర్ వ్యాధితో నిండినదై, నడువలేక పోయింది, అది ఒక సిగరెట్టు నుండి తీయబడిన నికొటిన్.

43 అప్పుడు అతడన్నాను, "నీకు తెలుసా, ఫిల్టర్ గుండా కూడా నీవు దానిని పొందవచ్చు." అతడన్నాడు, "నీవు ఫిల్టర్ ను కలిగియుండలేవు...ఏ ఫిల్టర్ యైనా నికొటిన్ ను బయటకు తీసి వేస్తుంది, పొగను బయటకు తీస్తుంది." "నీవు పొగను కలిగి యుండుటకు...తారే పొగను తయారు చేస్తుంది అన్నాడు. మరియు తారే నీకు క్యాన్సర్ను ఇస్తుంది అన్నాడు."

44 తరువాత అతడు వెళ్ళి, నీళ్ళ గుండా లాగి అన్నాడు, "కొన్ని సార్లు ఫిల్టర్ తో మీరు దానిని వడకట్ట గలరనుకొంటారు." అన్నాడు. "ప్రతిసారి నీవు దానిని ఎక్కడ లాగినను లెక్కకాదు." "వారంటారు, 'నేను దానిని ముక్కుతో పీల్చుటలేదు అంటారు,' అలాగైతే దానిని నోటిలోనికి తీసుకొని ఉమ్మివేయండి." అప్పుడు అతడు దానిని తీసుకొని, దానిని పైకి చుట్టి, దేని క్రిందనో పెట్టాడు. మరలా దానిని చూపించాడు, అది ఇంకా కేన్సర్ యైయున్నది. నీవు ఏమి చేయు చున్నావు? నీవు తిన్నగా నీ గొంతులో నుండి ఖ్రింగి వేస్తున్నావు, చూడండి? నీవు ఏమి చేసినను లెక్కకాదు, అది ఇంకనూ మరణమై యున్నది. చూడండి?

45 అప్పుడు ఒక కంపెనీ గూర్చి ఆలోచిస్తే, ఒక మనిషిని అది తగినంతగా మోసము చేస్తుంది, వారి సొంత ప్రజలను మోసము చేయుటకు ప్రయత్నము చేస్తున్నది. అది

ఒక రాబందు వలె, వాటి సొంత మాంసమును భక్షించునట్లుగా యున్నది. ధనార్జన, దేశమునకు, యవ్వనస్థులకు మరణమును అమ్ముచున్నది. వారు బయటకు వెళ్ళి యుద్ధభూమిలో వారి కొరకు చనిపోవుచున్నారు. మరలా తిరిగి అబద్ధపు నటన క్రింద, అలాటి కార్యము చేస్తూ వారి ఆస్తిని దోచుకొనుచున్నారు, "ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము, కాని పొగత్రాగుతున్న మనిషి యొక్క రుచి." ఆ రుచిని పొందుటకు నీవు పొగను కలిగియుండ వలసియున్నావు. "ఒక పొగత్రాగే మనిషి యొక్క రుచి."

46 అయినను, ప్రజలు దాని కొరకు ఎలా పడిపోవుచున్నారో! వారు దానిని తీసుకొంటారు. అది కేవలము నిన్ను ఎక్కువ మోసము చేయుట కొరకే. చూడండి, అది దయ్యమునదై యున్నది. నీ జీవితమును గూర్చి వారికి శ్రద్ధ లేదు. వారికి నీ మీద ఏ జాలియు లేదు. వారికి డబ్బు వస్తున్నంతవరకు, ఆ సరుకును నీకు అమ్మి నీవు చనిపోవుటను వారు గమనిస్తారు.

47 రాజకీయములు మరియు యుద్ధములు వలె యున్నది. యుద్ధము నందు నాకు నమ్మకము లేదు. మనము ఎన్నడైనా ఒక యుద్ధమును కలిగియుండాలని నేను నమ్మను.

దేవుడు తెస్తున్న ఆ గొప్ప రాజ్యము నందు నాకు నమ్మక మున్నది. ఆయన గొప్ప ఆధిపత్యము క్రింద తేబోయే ఆ గొప్ప నాగరికత, అక్కడ ఎన్నడూ మరొక యుద్ధ ముండదు. ఒక దేశము మరొక దేశముపై ఈటెలను ఎత్తదు. అందరూ సమాధానముతో యుంటారు. నిత్యమైన సమాధానము.

48 కాబట్టి ఈ విధమైన నాగరికత యుద్ధమును తెస్తుంది. మనము ఎంత ఎక్కువ నాగరికతలోనికి వెళ్ళితే, దాని క్రింద, అంత ఎక్కువ యుద్ధమును మనము కలిగి యుంటాము. ఒకరు మరొకరి కంటే ఎక్కువ నాగరికతగా యుండాలని ప్రయత్నించుచున్నారు. ఎక్కువ నాగరికత ఎక్కువ యుద్ధమును తీసుకొస్తుంది. చూశారా?

49 ఈ నాగరికత క్రింద ఏ ముందో చూడండి, అలాటి దానిని ఒక మనిషి బయటకు పారవేయాలి. అది చేసేది ఏమిటంటే, కేవలము నిన్ను మోసగించి ఎక్కువ సిగరెట్లు కొనునట్లు చేస్తుంది. ఏలయనగా ఒక మనిషి, సిగరెట్లు త్రాగుట...అది దయ్యము అని నేను నమ్ముతాను, ఆ నికోటిన్ దయ్యము పురుషునిలో లేక స్త్రీలో యున్నది. ఒక సిగరెట్టు ఆ నికోటిన్ దయ్యమును తృప్తి పర్చినట్లయితే, చివరకు అది నిన్ను ఒంటరిగా విడిచి, ఆ ఒక సిగరెట్టుతో, అది నిన్ను భూతమువలె వెంటాడుతుంది. తరువాత ఒక ఫిల్టర్ తీసుకొంటావు, అప్పుడు మూడు వంతులలో ఒక వంతు దాని గుండా వస్తుంది, లేక మూడు వంతులలో ఒక వంతు నికోటిన్ దాని గుండా వస్తుంది. అప్పుడు ఆ సిగరెట్ స్థానమును తీసుకొనుటకు, అది మూడు సిగరెట్లు తీసుకొంటుంది. అప్పుడు నీవు ఒకటి నుండి మూడు సిగరెట్లు త్రాగుతావు.

50 చూడండి, అది కేవలము ఒక ఎత్తుగడ, ఒక మోసము, సిగరెట్లు అమ్ముటకు ప్రయత్నము చేసే ఒక ఎత్తుగడ. ఒక మనిషి తిన్నగా పైపు ద్వారా పొగాకు త్రాగుట లేక సిగరెట్టు ద్వారా పొగాకు త్రాగ నిచ్చుటకంటే, వారికి ఎక్కువ సిగరెట్లను అమ్ముటయై యున్నది. ఇప్పుడు చూడండి అది దయ్యమునదై యున్నది.

51 దాని వైపు చూస్తూ నేను అక్కడ నిలబడి యుండగా, అది ఎంత మోసకరముగా యున్నదో, అప్పుడు నాకు ఒక ప్రశ్న వచ్చింది. నేను వంగి, ఆ పెట్టె వైపు మరలా చూశాను... అప్పుడు సరిగ్గా నాతో ఏదో మాట్లాడినట్లయింది. "అయితే ఆ నినాదము బాగుగానే యుంది, 'ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము, ఒక పొగత్రాగే మనిషి యొక్క రుచి.'" అది మోసమని, నా మనస్సు తట్టింది. ఇంకా భౌతిక పరిధిలోని పొగాకు వలె, ఈ దినము యొక్క సంఘ విధానములో చూడండి, అది ఒక మోసము.

52 ఏది నిజముగా సత్యమో, ఏది యధార్థమో అనే విషయములో, ప్రపంచమంతా అది చివరకు ఒక గొప్ప మోసముగా మారింది. చూడండి, రాజకీయాల్లో సహితము, సాంఘిక వ్యవహారాలలో, పాఠశాలలలో, సమస్తములో, అది ఒక మోసముగా మారింది.

53 ఒక యవ్వనస్థుడు మొన్నటి దినమున చెపుతున్నాడు, అదేమంటే అతడు ఆర్మీ క్యాంప్లో యుండగా, ఒక యవ్వన సైనికునిపైకి ట్యాంకు దూసుకొని వెళ్ళింది. అతని ఊపిరితిత్తులు, అతని పొట్ట, అదంతా బ్రద్దలై పోయింది. వారు అతనిని హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళారు. అక్కడ ముగ్గురు లేక నలుగురు వైద్యులు వరుసగా నిలబడి యున్నారు. ప్రతి ఒక్కరూ వరుసగా నిలబడి యున్నారు. ఇద్దరు లేక ముగ్గురు సైనికులు, వారి స్నేహితుడిని పట్టుకొని యున్నారు. అతడు కనీసము శ్వాస పీల్చలేకపోతున్నాడు... అతడు శ్వాస పీల్చిన ప్రతిసారి, అతని ఊపిరి తిత్తులు తిన్నగా ప్రక్కటెముకలకు అతుక్కొనుచున్నవి. అది లోపల రక్తము కారునట్లుగా చేయుచున్నది. ఆ యవ్వనస్థుడు ఆ వరుసలో నిలబడియున్నాడు. ఆ వెనుక, వెనుక వరసలో యున్న వారు, ఏదో చెవిలో నొప్పితో యున్న వారిని ముందుకు వెళ్ళనిచ్చారు.

54 అతడు లేచే సమయానికి, ఎవరో ఒక సేనాధిపతి, చర్మము మీద దద్దురుతో యున్న ఒక కుర్రవాడినో లేక బాలికనో తీసుకొచ్చాడు. వారు ఆ వరుసను ఆపి, ఆ సేనాధిపతి బిడ్డను లోనికి తీసుకొన్నారు. కానీ ఆ కుర్రవాడు బ్రద్ధలై, చనిపోవుచున్నాడు. అక్కడే నీవున్నావు.

55 ఆ సేనాధిపతి, ఆ వరుసలో యున్న అతని సోదరునిపై నిజమైన జాలి కలిగి యున్నట్లయితే, అతడు ఇలా చెప్పి యుండేవాడు "ఈ బిడ్డ వేచి యుండగలదు. ఆ మనిషిని త్వరగా తీసుకొని, అతనికి ఏదైనా చేయండి!"

56 అయితే ప్రతి మనిషి తన అధికారమును చూపించగోరుచున్నాడు. ఇప్పుడు, అందరూ అలా లేరు, లేదు. అందరూ ఆ విధంగా లేరు. కానీ ఎక్కువ మంది అక్కడ అలా యున్నారు. వారిలో అనేక మంది ఆలాగున యున్నారు. అయితే ఆ మనిషి కేవలము తన చిన్న బాలుని యొక్క చర్మము దద్దురు గురించియే ఆలోచిస్తాడు. కాని ఆ ట్యాంకు క్రింద నలుగగొట్టబడి యున్న ఆ దీన బాలుని గూర్చి ఆలోచించడు. బహుశ ఆ ట్యాంకు క్రింద పడిన బాలుడు తన ప్రాణము కాపాడబడినట్లయితే, ఆ బాలుడు ఒక దినమున యుద్ధభూమిలో మొదటి వరుసలో నిలబడతాడు. చూడండి, వారు దానిని ఆగి ఆలోచించరు. వారు వారి కొరకే ఆలోచిస్తారు.

"ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము."

57 నేను దాని వైపు చూశాను, నేననుకొన్నాను, "అది ఈ దినమున మనము కలిగియున్న సంఘములవలె, అది ఏదో ఈ దినమున సంఘశాఖల వలె యున్నది." వారిలో ప్రతి ఒక్కరూ వారి సొంత వడపోత సాధనాన్ని, సొంత పద్ధతిలో వడపోత సాధనాన్ని కలిగియున్నారు. ఏది వచ్చినా, ఏది లోనికి రాకపోయినా, వారి సొంత వడపోత సాధనముతో, వారు లోనికి మరియు బయటకు వడకడతారు. లోపటయున్న కొందరు అవిశ్వాసులను సంతోషపర్చటానికి, ఎంతో లోకాన్ని లోనికి రానిస్తారు. వారి దగ్గర డబ్బు యున్నట్లయితే, వారు ఏమైయున్నను, వారిని లోనికి తీసుకుంటారు. వారు పేరు ప్రతిష్ఠలు గలవారై యున్నట్లయితే, వారు ఏమైయున్నప్పటికి వారికి లెక్కకాదు, వారిని లోనికి తీసుకుంటారు.

కాని అక్కడొక విషయమున్నది, నీవు దేవుని యొక్క సంఘములోనికి ఆ విధముగా రాలేవు; ఇప్పుడు సంఘశాఖ కాదు, నా భావము నిజమైన యధార్థమైన దేవుని యొక్క సంఘము.

58 ఈ రోజున యున్న పొగాకు కంపెనీల వలె, ఈ చెప్పబడిన సంఘములోనికి, సంఘశాఖలోనికి వచ్చు ప్రజలు, వారు ఒక రుచిని కలిగియుంటారు. లోక సంబంధమైన

ఉన్నత వర్గమునకు చెందిన వారు. ప్రతి సంఘశాఖ వారి యొక్క సొంత వడపోత సాధనమును కలిగి యున్నది, వారు నిజమైన క్రైస్తవులందరిని, అతను బోధిస్తుండగా "ఆమేన్" చెప్పేవారిని, వారు బయటకు వడకడతారు; మరియు జుట్టు కత్తిరించుకొన్న స్త్రీలను, ఆ దేశములో వారు పేరు ప్రతిష్ఠలు గలవారుగా యున్నంత కాలము, ముఖములకు రంగులను వేసుకొన్న యెజెబెలులను వారు లోనికి తీసుకొంటారు. పలానా——పలానా పేరు గాంచిన సినిమా నటుడు, ఒక గొప్పవ్యక్తి మనలోనికి వస్తున్నాడు అంటారు. ఆ రకమైన వడపోత సాధనమును వారు వాడతారు. "మన సంఘము పలానా——పలానా అధ్యక్షుడు, ఒక సేనాధిపతి, అలాటి ఒకరు మన శాఖకు వస్తున్నారు అంటారు." చూడండి, ఏ విధమైన వడపోత సాధనమును వారు వాడుచున్నారో? ఆ వడపోత సాధనము, నిజానికి, లోక సంబంధమైనది, లోక సంబంధమైన ప్రజలది.

59 వారికి ఏమి కావాలో ప్రజలకు తెలుసు. కాబట్టి వారు కోరిన దానిని పొందగోరినట్లయితే, అప్పుడు వారు ఒక నిర్ణీతమైన వడపోత సాధనమును కలిగియుండవలసి యున్నది, అప్పుడు తగినంత లోకము, దాని గుండా మాట్లాడుచూ, వారి యొక్క లోక సంబంధమైన రుచిని తృప్తి పరుస్తుంది. "ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము, ఒక పొగత్రాగువాని యొక్క రుచి." ఒక మత సంబంధమైన లోకము యొక్క వడపోత సాధనము, మరియు ఒక లోకపు మనిషి యొక్క రుచి.

60 వారు భక్తి గలవారుగా ఉండాలనుకొంటారు. వారు తప్పక భక్తిగల వారుగా ఉండాలను కొంటారు, ఏలయనగా వారు ఒక ఆత్మను కలిగియున్నారు.

61 మనము మొదటగా ఈ దేశమునకు వచ్చినప్పుడు, ఇండియన్లు సూర్యుని తదితరమైన వాటిని ఆరాధించుట వారు కనుగొన్నారు. కారణము (ఎందు చేత?) అతడు ఒక మనిషై యున్నాడు. మనము ఆఫ్రికా అడవులలోనికి దూరముగా వెళితే, అక్కడ స్థానికులు వేటినో పూజిస్తారు. ఎందుచేత? వాళ్ళు మానవ మాత్రులు, వారికి కావాలి, వారు తప్పక ఆరాధించాలి.

62 కాబట్టి ఒక మనిషి, అతడు ఎంత దిగజారిన వాడైనను లెక్కకాదు, ఇంకా అక్కడేదో, ఎక్కడో యున్నదని అతనికి తెలుసు. కాని అతడు లోకము పట్ల ఎలాటి రుచిని కలిగి యున్నాడంటే, అతడు సరియైన వడపోత సాధనమును తీసుకొనలేడు. అతడు తాను సొంతగా తయారు చేసుకొన్న వడపోత సాధనమును కలిగియున్నాడు. ప్రతి ఒక్కరూ వారి కిష్టమైన వడపోత సాధనమును తయారు చేస్తారు.

63 ప్రతి సిగరెట్టు కంపెనీ, వారు ఏమి చేయగలరో, "ఒక నిజమైన వడపోత సాధనమును గూర్చి గొప్పలు చెప్పుకొంటారు! ఇది శ్రేష్ఠమైన ఫిల్టర్! అంతా పైకి యున్నది!" అలా పైకి యుంది. "రుచి వస్తుంది," "అంతా అలా పైకి యున్నది." అంటారు. ఓ అంతా మంచి కొరకు "పైకియున్నది"? ఆ వెనుక అంతములో ఏముంది? అది నిశ్చయముగా ఆలోచించే పురుషుడు లేక స్త్రీ యొక్క ఫిల్టర్ కాదు. కానీ వాళ్ళు అదే చెపుతారు. కేవలము ప్రజలను మోసము చేస్తారు.

64 ఇప్పుడు మన దినమున, మనము కనుగొనునదేమనగా, ప్రజలు ఒక రుచిని కలిగి యున్నారు. ఎందుకు ఒక మనిషి సిగరెట్టు త్రాగుతాడు? ఒక రుచిని తృప్తి పర్చటానికి. ఎందుకు స్త్రీలు సిగరెట్టు త్రాగుతారు? ఒక రుచిని తృప్తి పర్చటానికి.

65 సంఘము, ఒక మత సంబంధమైన గుంపు, ఒక దానిని నిర్ణయించి___అక్కడకు వచ్చే ప్రజలకు, వారికి ఒక విధమైన వారు కోరిన వడపోత రుచిని, వారికి ఇవ్వవలసి యున్నది. వారికి ఏమీ రుచి దొరకకపోతే, వారికి ఆ సిగరెట్టు అవసరము లేదు. మతములో వారు కోరిన రుచిని వారు పొందకపోయినట్లయితే వారు ఆ మతమును తీసుకొనరు. ఇప్పుడు, అది ఎంత తేటగా యుండాలో అంత తేటగా వుంది.

66 పొట్టి బట్టలు వేసికొన్న స్త్రీలు, జుట్టు కత్తిరించుకొన్న స్త్రీలు, ముఖమునకు రంగులు వేసుకొన్న స్త్రీలు, లైంగికముగా కనబడు వస్త్రధారణ, వారికి అది కావాలి. వారికి అది ఇష్టము.

67 ఈ ఉదయమున, గత ఆదివారము ఉదయమున నేను మాట్లాడినట్లుగా, చక్రములోని లోపట చక్రము, లేక ఆ మనస్సులోపటయున్న, లోపట ఆత్మ. అది నీ శరీరమునకు మరియు ఆత్మకు మధ్య యున్న మనస్సు, ఎలా పరిపూర్ణముగా పరిశుద్ధాత్మతో అభిషేకించబడవచ్చునో. మీ అందరికి అది అర్థమైనదా? [సంఘము "ఆమేన్," చెప్పింది—ఎడి.]

68 ఇప్పుడు, ఎడ తెగకుండా ఈ వర్తమానమును వెంబడించుటకు *ఈ దుష్ట యుగపు దేవత, అంత్య దినములలోని అభిషక్తులు.* ఆ బయట, ఆ మధ్య భాగము...మొదటి చక్రము, మానవ జ్ఞానేంద్రియము. రెండవ చక్రము మనస్సు యొక్క జ్ఞానేంద్రియములు, స్వచిత్తము, ఇష్టము, ఆశ, అలాంటివి. కాని లోపల ఆత్మ యున్నది; ఆ ఆత్మ ముందుగా నిర్ణయించబడియున్నది.

కాబట్టి, బయట శరీరము మనస్సుకు లోబడునట్లుగా అభిషేకమును పొందగలరు. "కాని పాపము చేయు ఆత్మ, మరణిస్తుంది." అవిశ్వాసముతో దేవుని యొక్క వాక్యమును తిరస్కరించు ఆత్మ, శాశ్వతముగా...ఎల్లప్పుడు మరణించి యున్నది.

69 నిత్యమైన మరణమును నేను నమ్ముతాను, ఆలాగుననే నిత్యమైన పరలోకమును నేను నమ్ముతాను, కాని నిత్యమైన నరకము లేదు. ఒక నిత్యమైన నరకము అనునది అక్కడ లేదు. అక్కడ ప్రజలకు నిత్యమైన మరణమున్నది...వారిలో అనేకులు భక్తిగలవారు, ఈ రోజున ప్రపంచములో వారు చనిపోయి యున్నారు.

70 "సుఖ భోగములయందు జీవించు స్త్రీ," జుట్టు కత్తిరించుకొన్న స్త్రీ, ముఖములకు రంగులు వేసుకొన్న స్త్రీ, "ఆమె బతికి యుండగానే చచ్చియున్నది." బైబిలు ఆ రీతిగా చెప్పింది. చూడండి? చూడండి, ఆమె భక్తి పరురాలుగా యుండవచ్చు, కాని ఆమె ఎన్నడూ రక్షణ పొందలేదు. ఆమె బాహ్య కదలికను కలిగియున్నది. ఆమె పాటల బృందములో పాటలు పాడవచ్చు, లేక ఆత్మలో ఆమె నాట్యము చేయవచ్చు, ఆమె భాషలతో మాట్లాడవచ్చు, మరియు ఆత్మ యొక్క ప్రత్యక్షతలన్నిటిని కలిగి యుండవచ్చు కాని ఆ లోపట యున్న ఆత్మ దేవుని యొక్క కుమార్తె కానిదే, చూడండి, ఆమె ఏమి చేసినను తప్పిపోయింది.

71 ఇశ్రాయేలు, బయటకు ఆత్మ సంబంధముగా, అందరూ దేవుని యొక్క మంచితనముతో నింపబడ్డారు, వారు దేవునిని ఎలా గౌరవించియున్నారో, కాని అది పని చేయలేదు. వారి అంతరంగములో దేవుని వాక్యమును గుర్తించలేక పోయారు.

72 కాని దేవుని యొక్క ఆత్మ ద్వారా నీవు తిరిగి జన్మించియున్నపుడు, అప్పుడు నీవు ఒకదానిని కలిగి యున్నావు...నీవు ఒక దేవుని యొక్క కుమారుడవైయున్నావు, నీవు ఎల్లప్పుడు ఒక దేవుని యొక్క కుమారుడవై యున్నావు, మరియు నీవు ఎల్లప్పుడు ఒక దేవుని యొక్క కుమారుడివిగా యుంటావు. దానిని వేరు చేసే మార్గమేలేదు, ఎందుకనగా...నీవు నిత్య జీవమును కలిగి యున్నావు. మరియు నిత్యమైనది ఎన్నడూ ప్రారంభము కాలేదు; లేక ఎన్నడూ అంతము కాదు.

73 ఓ, దేవుని యొక్క కృపను బట్టి, అలాటి గొప్ప మర్మముల యొక్క గ్రహింపును ఆయన మనకిస్తాడు! పౌలు ఇక్కడ మాట్లాడినట్లుగా, ఎఫెసీ పత్రికలో ముందుకు, భార్యభర్తలను గూర్చి అన్నాడు. "ఇది ఒక మర్మమైయున్నది," స్త్రీలు ఎలా తప్పక తమ యొక్క భర్తలను గౌరవించవలసియున్నదో, రెండవ చోట సహితము, పూర్తి బైబిలులో, ఎన్నడైనా ఆ గౌరవమును గూర్చి ఎలా మాట్లాడి యున్నదో, నేను నమ్ముతాను. అన్నాడు, "స్త్రీలారా,

మీ భర్తలకు లోబడియుండుడి, ఆమె తన భర్తను గౌరవించాలి.” అప్పుడు భర్త కూడా తప్పక, అతని భార్య, ఒక దేవుని యొక్క కుమారుడిగా అతనిని గౌరవించునట్లు, అతని భార్య ముందు అలాటి యోగ్యమైన జీవితమును జీవించవలసి యున్నాడు. అతడు అలాటి జీవితమును జీవించక పోయినట్లయితే, ఆమె అతనిని గౌరవించదు. ఎందుకంటే అతడు దేని నుండి తయారు చేయబడ్డాడో ఆమె ఎరిగియున్నది. కానీ ఒక పురుషుడు, గౌరవనీయమైన మనిషిగా, తన భార్య ముందు తన యొక్క కుటుంబము ముందు, శుద్ధమైన మరియు గౌరవనీయమైన జీవితమును జీవిస్తున్నపుడు, ఒక నిజమైన దేవుని యొక్క సేవకుడు, అప్పుడు, స్త్రీ, పిల్లలు, అందరూ ఆ సేవకునికి భయపడి గౌరవము ఇయ్యవలెను.

74 ఇప్పుడు గమనించండి. స్త్రీలారా, వారికి జుట్టు కత్తిరించుకోవాలని యున్నది. వారు పొట్టి బట్టలు, ముఖమునకు రంగులు, ఆకర్షణీయముగా ఉండగోరుచున్నారు. ఈ చిన్న స్త్రీలు ధరించే, దేహము కనపరచు అంజూరపు కచ్చడములు వంటి పేలికలు, ఈ రోజులలో అవి వారికి కావాలి, వారు దానిని చేయగోరు చున్నారు; మరియు ఇంకనూ వారు సంఘమునకు వెళ్ళగోరుదురు. మీరు చూశారా, మనస్సు పై యున్న అభిషేకము, ఆత్మ మీద అభిషేకము కాదు. చూడండి?

75 ఒక క్రైస్తవుడిగా యుండాలను కొంటారు, ఇంకా ఈ కార్యములు చేస్తారు మరియు సంఘకాపరి అది పరవాలేదు అంటాడు. అది పరవాలేదు అని అతడన్నప్పుడు, “నీవు ఒక సభ్యుడవు కావచ్చును, నీ పేరు నా సంఘ పుస్తకముల పై యుండగలదు; అది పరవాలేదు,” అప్పుడతడు ఆమెకు, ఒక లోక సంబంధమైన స్త్రీ యొక్క రుచికి తగినట్లుగా, సంఘశాఖా సంబంధమైన ఫిల్టర్ను అతడు ఆమెకు ఇచ్చుచున్నాడు. ఆమె లోకమును ప్రేమిస్తుంది. దాని రుచిని ఆమె ఇష్టపడుతుంది. కాబట్టి అతడు ఆమెకు ఒక వడపోత సాధనమును కలిగియున్నాడు, కాని ఆలోచించే స్త్రీ నుండి ఆమె ఎంతో దూరముగా యున్నది. కానీ అక్కడే నీవున్నావు. అక్కడే నేను నా అంశమును పొందియున్నాను.

76 లేదు, ఆమె ఆలోచించే స్త్రీ కాదు. ఆమె ఆలోచించినట్లయితే, చివరి దినమున ఆమెకు తీర్పు తీర్చేది సంఘము కాదని గుర్తిస్తుంది. ఆమె చెందియున్న సొసైటీలు, సహవాసములు పై యున్న నమ్మకత్వమును బట్టి, ఆమె యొక్క సభ్యత్వమును బట్టి, ఇప్పుడు సంఘము ఆమెకు తీర్పుచేయుచున్నది. ఇప్పుడు దాని ద్వారా వారు ఆమెకు తీర్పు చేయుచున్నారు. కాని చివరి దినమున దేవుడు ఆమెకు తీర్పు తీర్చనై యున్నాడు. కాబట్టి ఆమె ఆలోచించుట లేదు.

77 కేవలము ఆ పొగత్రాగుచున్న మనిషి వలె అదియున్నది; అతడు తన యొక్క సిగరెట్టును ఎంత ప్రేమిస్తాడనగా, చివరకు అతని ఆలోచనా సామర్థ్యములు నికోటిన్ తో తిమ్మిరి పట్టి యున్నది. స్త్రీలు యొక్క కోర్కెలు ఆమె ఆలోచించే సామర్థ్యములకు ఎంత తిమ్మిరి పట్టించినవనగా, చివరకు ఆమె ప్రభువు దృష్టిలో చెడు కార్యములను చేస్తుంది. ’కారణము ఆమె దానిని చేయగోరుచున్నది; అది ఒక లోక సంబంధమైన స్త్రీ యొక్క రుచిని తృప్తి పరుస్తుంది. కాబట్టి ఆమె లోక సంబంధమైన సంఘము యొక్క వడపోత సాధనమును తీసుకొంటుంది. ఆమె తిన్నగా చక్కగా దాని గుండా వెళుతుంది. ఆమెను ఏదియు బాధించదు.

78 ఇప్పుడు అది సత్యమని మనము చూస్తాము. “అది పరవాలేదు అని సంఘకాపరి అంటాడు, దానిని చేయుటను బట్టి మనము స్త్రీలను దోషులుగా తీర్పు తీర్చుట లేదు. అది సరియే.” కాని దానిలో తగినంత పాపమున్నది; అది అతని వడపోత సాధనము ద్వారా. అది చూపునది ఏమనగా, వారు వేదాంత పాఠశాల యొక్క వడపోత సాధనము గుండా వెళ్ళియున్నారు. మరియు వారు వేదాంత పాఠశాల రుచి కలిగియున్నారు. వారు

వేదాంతము యొక్క రుచిని కలిగియున్నారు. కాని నిశ్చయముగా అది, దేవుని యొక్క వడపోత సాధనము గుండా వెళ్ళి యుండలేదు. లేదండి.

79 ఇప్పుడు, వేదాంతపరముగా ఆలోచించే మనిషికి, వేదాంత పాఠశాల పరమైన వడపోత సాధ మున్నది. అక్కడ సంఘమును గూర్చి ఆలోచించే మనిషికి, అక్కడ సంఘము యొక్క వడపోత సాధనమున్నది. సిగరెట్టును గూర్చి ఆలోచించేవారికి, సిగరెట్టు ఫిల్టర్ యున్నది, అక్కడ నిజముగా ఆలోచించే వానికి నిజమైన ఫిల్టర్ యున్నది. దేవుడు ఒక ఫిల్టర్ ను కలిగియున్నాడు. అది ఆయన వాక్యమే. అది ఒక వేరు చేయుటయై యున్నది. ఏలయనగా అది పాపమును వేరు చేయు జలములైయున్నది. ఇప్పుడు, అదే ఆలోచించే మనిషి లేక పరిశుద్ధ మనిషి యొక్క రుచి.

80 ఒక మనిషి, ఆ విధమైన లోక సంబంధమైన ఫిల్టర్ గుండా వెళ్ళినప్పుడు, అతనికి లోక సంబంధమైన రుచి వస్తుంది. ఆ పొగాకు కంపెనీవలె, ఆ వడపోత సాధనము గుండా వారిని త్రోయుట ద్వారా, అతడు తన సంఘములో ఎక్కువ మంది సభ్యులను పొందుచున్నాడు. "అక్కడ పురుషుల కంటె ఎక్కువ మంది స్త్రీలు సంఘమునకు వెళ్ళు చున్నారు," అని వారన్నట్లయితే. బహుశ అది కావచ్చు. ఇప్పుడు అది అంతా ఎంతో సత్యము, ఆమె సంఘమునకు వెళ్ళగలదు, మరియు ఆమె కోరినది ఏదైనను చేయగలదు. అది నిజము. ఆమె దానిని చేస్తుంది, మరియు దేనితోనైనా ఆమె ఏకమవుతుంది. ఎందుకనగా ఆమె ఒక సంఘ వడపోత సాధనముగుండా వెళ్ళియున్నది. కాని ఆమె దేవుని యొక్క వడపోత సాధనము గుండా వెళ్ళియుంటే, ఆమె దాని నుండి వేరుగా బయటకు వస్తుంది. చూడండి? ఆమె దేవుని వడపోత సాధనము గుండా వెళ్లి, కత్తిరించుకొన్న జుట్టుతో బయటకు రాలేదు. ఆమె దానిని చేయలేదు.

81 బహుశ ఇది ఎవరికో కొంచెము చేదుగా ఉండబోతుంది. ఆమె దేవుని యొక్క వడపోత సాధనము గుండా వచ్చుట ప్రారంభించినపుడు, వారు తమ వెంట్రుకలను కత్తిరించరాదని అది చెపుతుంది, అలాగైతే (ఏమిటి?) ఆమె అవతల వైపున బసచేస్తోంది. అలాంటి కార్యమును చేయుట, పాపము అని అది చెప్పినప్పుడు, దానిని చేయుట ఆమెకు అవమానమైయున్నది.

"ఆమె కోరినట్లయితే," అతడంటాడు "మంచిది, ఆమె తప్పక వెంట్రుకలు కత్తిరించుకోవాలి."

అలాగైతే అన్నాడు, "వెంట్రుకలు కత్తిరించుకోండి". "స్త్రీ తన తల వెంట్రుకలు కత్తిరించుకొనుట అవమానము," అన్నాడు. "అప్పుడు ఆమె తలకు ముసుకు వేసుకోవాలి." ఆమె తల వెంట్రుకలు ఆమెకు ముసుకుగా ఇవ్వబడియున్నవి; టోపీ కాదు, స్త్రీ, ఆమె యొక్క తల వెంట్రుకలే ఆమెకు పైట చెంగుగా ఇవ్వబడినవని బైబిలు చెప్పింది. సత్యము అది చూపున దేమనగా ఆమె దేవునికి ఒక నాజీరు. స్త్రీవి పొడవైన వెంట్రుకలు అనగా భావము ఆమె ప్రభువుకు నాజీరు. ఇప్పుడు అది సత్యమని మనకు తెలుసు.

82 కానీ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఒక ఆలోచించే మనిషి, పొగత్రాగగలడు, అతని రుచిని పొందుతాడు, అతనికి తప్పక తగినంత జ్ఞానముండాలి, దానిని తెలుసుకోవటానికి, అదేమనగా పొగాకు నుండి అతడు తారును పొందుచున్నాడు. అది కేవలము ఏమి చేసిందంటే, అతడు ఎక్కువ సిగరెట్లు కొనునట్లు అతనికి, ఎక్కువ అమ్మునట్లు చేసింది.

83 సంఘము యొక్క వడపోత సాధనము ఏమి చేసిందంటే, ఎక్కువమంది సభ్యులను వారికి ఇచ్చింది మరియు వారు దేనినైనా చేసి ఇంకనూ సంఘమునకు చెందిన వారుగా యుంటారు, వారు ఎక్కువ సభ్యులను పొందుతారు. వాక్యము ద్వారా జన్మించిన క్రైస్తవులను మనము విడిచిపెట్టి, ఈ రోజు మనము సంఘములలో, ప్రతి ఒక్కరిని లోనికి వడకడితే ఏమి జరుగుతుందినేక మంది ఖాళీ ప్రసంగముతో, ఈ రాత్రి గోడకు

ఎదురుగా పైకి నిలబడతారు, అది సత్యము; ఏలయనగా అది వడపోత సాధనము గుండా వెళ్లియున్నది.

84 నా హృదయములో నేను ఒకే ఒక ఆశను కలిగియున్నాను, వినుచున్న ప్రతిఒక్కరూ అదే ఆశను కలిగియున్నారని నేను నమ్ముతాను. "దేవా, ఆ వడపోత సాధనముగుండా నన్ను వడకట్టి తీసుకొనివెళ్ళుము." దావీదు చెప్పినట్లుగా, "ప్రభువా, నన్ను పరీక్షించుము, నన్ను శోధించుము, నాలో ఏదైనా చెడుయున్నట్లైతే, దానిని బయటకు తీసివేయుము." చూడండి? నాకు దేవుని వడపోతకావాలి. లోకము ఏమి చెపుతుందో, సంఘము ఏమి చెపుతుందో నేను లెక్క చేయను; ఈ దినములలో ఒక దినమున తీర్పు కొరకు నేను నీ ముందు నిలువవలసి యున్నదని ఎరిగినవాడనై, నేను ఒక ఆలోచించే మనిషిగా ఉండగోరుచున్నాను.

85 గమనించండి, ఎక్కువ సిగరెట్లు అమ్ముట కొరకు పొగాకు కంపెనీ దానిని చేస్తుంది, ఎక్కువ సభ్యులను పొందుటకు సంఘము దానిని చేయుచున్నది. జుట్టు కత్తిరించుకొన్న స్త్రీ, పొట్టి బట్టలు ధరించిన స్త్రీ, దేవుని యొక్క వడపోతలో పట్టబడుతుంది, జుట్టు కత్తిరింపుతో ఆమె దాని గుండా వెళ్ళలేదు, ఏలయనగా బైబిలు చెప్పింది ఆమె దానిని తప్పక చేయరాదని, ఆమె తన జుట్టు కత్తిరించినపుడు, ఆమె తన తలను అవమానపరుస్తుంది. మనము దానిని తప్పక తెలుసుకోవాలి. కానీ ఆమె, మిగిలిన, వారందరూ సంఘముగుండా వెళ్ళుచున్నారు. కొన్ని సార్లు నేను నిలబడి...

86 ఎవరిని తక్కువగా మాట్లాడుటలేదు; నేను వ్యక్తిగతముగా ఎవ్వరితో ఎన్నడు మాట్లాడను, కానీ అది సంఘములో పాపమైయున్నది. దానిని గూర్చి మీరే సాక్షులు. "పలానా——పలానా వ్యక్తి లేక శ్రీ పలానా——పలానా వ్యక్తి అని లేక పలానా——పలానా రెవరెండ్ పలానా——పలానా వ్యక్తియని" నేను ఎన్నడు చెప్పను, లేదండి. పాపమును పాపమని నేను చెపుతాను. అది నా కుటుంబములో యున్నట్లయితే అది నేను, అది ఎవరిలో యున్నను, అది ఇంకనూ పాపమును ఒక వ్యక్తిగా కాదు, వ్యక్తులకు వ్యతిరేకముగా నేను మాట్లాడను. నేను పాపమునకు వ్యతిరేకముగా మాట్లాడతాను.అది నేనైనా లేక అది ఎవరైనను అది దేవుని యొక్క వడపోత గుండా ప్రారంభమవుతుంది, అది అక్కడే ఆపివేస్తుంది.

87 గమనించండి. జుట్టు కత్తిరించుకొనే స్త్రీలు, పొట్టి దుస్తులు ధరించేవారు, ముఖమునకు రంగులు వేసుకొనే వారు, పెంతెకొస్తు ఫిల్టర్ గుండా సులువుగా గింజలవలె దిగిపోతారు, తిన్నగా మరణము లోనికి వెళ్ళిపోతారు. ఏలయనగా..."దానిలో ఏ హాని లేదని ఆమె అంటుంది."

"మీరు లోకమును గాని లోకములో యున్నవాటిని గాని ప్రేమించినట్లయితే కనీసము దేవుని ప్రేమ నీలో యుండదు."

88 ఆమె యొక్క ఆత్మలో ఆ రుచియున్నట్లయితే, అప్పుడు ఈ మనస్సు గుండా లోనికి, దేవుని యొక్క వాక్యమునకు వ్యతిరేకమైన వాటిని, ఆమె తన ఆత్మగుండా లోనికి లాగుకొంటుంది, ఆ రుచి గుండా అది రాగలదు. చూచుట, రుచి...అది ఆలోచన గుండా తర్కము గుండా లోనికి రాగలదు, "దానిలో హానిలేదంటావు, నాకు రుచి యున్నది, నాకు భావోద్రేకములున్నాయి, నాకున్న భావోద్రేకములు సరియైనవేయని అంటావు." ఆమె ఆత్మ ఆ విధమైనదైతే అది దానిగుండా తిన్నగా అమె ఆత్మలోనికి రాగలదు. ఆమె దేవుని యొక్క వడపోతగుండా దానిని లాగుకొనుటలేదని అది చూపుతుంది.

ఆమె వెంట్రుకలు కత్తిరించు కొన్నట్లయితే, ముఖమునకు రంగులు వేసుకున్నట్లైతే, పొట్టి బట్టలు, ప్యాంటులు, పురుషులవలె కనబడు వస్త్రములు, మీరు వాటిని ఏమని పిలుస్తారో ఆ వదులు గాయున్న వస్త్రములన్నీ, అలాంటి వాటిని చెపుతున్నట్లైతే, ఆ

కార్యములు చేస్తున్నట్లైతే, లోకము కొరకు జీవిస్తున్నట్లైతే, ఆమె దానిని ఆపివేస్తుంది; ఆమె దాని గుండా అక్కడకు వెళ్ళలేదు, లేదండి, ప్రారంభములోనే అది ఆమెను ఆపివేస్తుంది.

89 గమనించండి, ఒక మనిషి ఆమె యొక్క ఎర్రని పెదవులవైపు, రంగులు వేసుకొన్న ముఖము వైపు, పొట్టి బట్టలు, లైంగికముగా కనబడు వస్త్రములు వైపు, ఆమె కలిగియున్న వాటి వైపు చూస్తే, ఒక నిజముగా అలోచించే మనిషి ఆమె వైపు చూడడు. కానీ కళ్ళకు ఆమె ఎలా కనబడినా లెక్క కాదు, ఒక ఆలోచించే మనిషి తన తలను త్రిప్పుకొంటాడు. ఎందుచేత? అతడు దేవుని వడపోత గుండా వెళ్ళాడు, ఆమె వైపు చూచుట అతని హృదయములో వ్యభిచారము చేయుట అని అతడు ఎరిగియున్నాడు, ఆమె చక్కగా యున్నదని అతడు తలంచడు.

"అది అతనికి చక్కని విషయము కాదా!" అని అంటారా.

అది కాదు, అతనికి కాదు. ఆలోచించే మనిషికి రోతగా కనబడుతున్న దిక్కు మాలిన, ధౌర్భాగ్యమైన, యెజెబెలు యైయున్నది. ఒక దేవుని యొక్క కుమారుడు ఆమె అవమానమును చూసి ఆమెకు చెందిన కుటుంబములో చెందియుండుటను బట్టి సహితము సిగ్గుపడతాడు. అది సత్యము "ఆమె నా యొక్క సహోదరిగాయుండి ఎలా అలాగున యుండగలదు?"

90 చూడండి, ఆమె ఒక వడపోత ద్వారా లాక్కుంది, మరొక వడపోత ద్వారా వచ్చింది ఆమె ఏ మాత్రమూ చక్కనిదని తలంచడు. ఒక నిజమైన దైవజనునికి అది సౌందర్యము కాదు.

91 గుర్తుంచుకోండి, కొన్ని నిమిషములలో మనము దానిలోనికి వెళ్ళుచుండగా ఒకప్పుడు యేసు క్రీస్తు యొక్క రక్తము వడపోత సాధనముగా మారకముందు, "దేవుని యొక్క కుమారులు నరుల కుమార్తెలు చక్కని వారని భార్యలుగా తీసుకొనిరి." దేవుడు ఎన్నడూ దానిని క్షమించలేదు, ఇశ్రాయేలు ప్రయాణములో మరల అది జరిగియున్నది, మరియు దేవుడు వారిని ఎన్నడూ క్షమించలేదు, వారిలో ప్రతి ఒక్కరు నశించారు.

ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము!

నేను ఇక్కడ కూటములో నుండి బయటకు వచ్చాను; ఒక రాత్రి ఒక చిన్న రిక్కీ ఆలయము వెనుక నిలబడియున్నది. మూడు లేక నాలుగు సంవత్సరాల క్రితము నాతో అన్నది. "నీవు దానిని చెప్పుటకు కారణమేమనగా నీవు ముసలివాడవు అన్నది." "వారు చక్కగా కనబడుతున్నారు," అన్నది.

నేనన్నాను, "నేను దానిని ఊహించగలను." అతని చూపుల నుండి అతడు ఎలా కనపడతాడో నీవు చెప్పవచ్చు. నేనన్నాను, "నన్ను నీకు ఒక సంగతిని చెప్పనిమ్ము. నీకు ఎంత వయస్సున్నప్పటికి?"

"దరిదాపుగా ముప్పయి యేళ్ళు యుండవచ్చు"

92 నేనన్నాను, "నేను నీకంటే పదిహేను సంవత్సరములు యవ్వనుడుగా యున్నప్పుడు నేను ఆ విషయమునే తలంచియున్నాను." నిజము, అది ఇంకా మురికియైయున్నది!

93 ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము! ఇప్పుడు గమనించు. అతడు అదియై యున్నట్లయితే దేవుని యొక్క వాక్యము గుండా దేవుని వడపోతగుండా, అతడు వడ కట్టబడి యున్నట్లయితే, అతడు ఆమె వైపు చూడడు, ఆమె చక్కగా యున్నదని అతడు తలంచడు, ఆమె ఒక యెజెబెలు అని అతడు తలస్తాడు. ఆ ఎర్రని పెదవుల వెనుక యున్న విషపుకోరలు అతనిని కరుస్తాయి. అతనికి తెలుసు, బైబిలు చెప్పింది, "ఆమె గవునులు, నరకపు గవునులు, మరియు వాటిలోనికి నడిచే ఒక మనిషి, ఒక ఎద్దు దానిని నరుకు ఒక కసాయి వాని యొద్దకు వెళ్ళినట్లుగా యుంటుంది." అక్కడే ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమున్నది.

94 నీవు ఏది కోరుకుంటావు? ఆ విధముగా వస్త్రధారణ చేసిన స్త్రీలు, వీధిగుండా వస్తూ యుండగా పురుషులైన మీరు మీ తలను త్రిప్పండి, ఆ విధముగా చూస్తూ కొలుస్తున్నట్లైతే, నీవు ఆలోచన పరుని వడపోత సాధనమును వాడుటలేదు. ఏలయనగా నీవు దానిని చేసినప్పుడు, నీవు వ్యభిచరించుచున్నావు. కారణము, ఫిల్టర్ చెప్పినదేమనగా, "ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే అతని హృదయములో ఆమెతో వ్యభిచరించు చున్నాడు." ఆలోచించే మనిషీ, నీ తలను త్రిప్పివేయుము, ఆమె నుండి దూరముగా వెళ్ళు. ఆమె చక్కగా లేదు. ఆమె ఒక సర్పమైయున్నది; అది నిజము, ఒక విధముగా త్రిప్పుకొంటుంది. ఒక విధముగా ప్రవర్తిస్తుంది. ఒక విధముగా కుడుతుంది. ఆమెకు దూరముగా వెళ్ళుము.

95 ఓ, అవును, దేవుని యొక్క వాక్యము ఒక ఆలోచించు మనిషి యొక్క వడపోత సాధనము. ఎవరికైనా అది తెలుసు. నీ ఆత్మ దాని గుండా వడకట్టబడుతుంది. దేవుని వాక్యము ద్వారా. నీవు దేవుని గుండా వచ్చినప్పుడు, అది నిన్ను తయారు చేస్తుంది. ఒక మనిషి దేవుని యొక్క వడపోత సాధనము గుండా వచ్చినప్పుడు, అతనికి పరిశుద్ధ మనిషి రుచిని ఇస్తుంది. అది సత్యము, నీవు దేవుని యొక్క వడపోత సాధనము గుండా వచ్చినప్పుడు, అప్పుడు నీ రుచి ఒక పరిశుద్ధుని రుచియై యుంటుంది. అది ఒక నీతిమంతుని రుచిగా వుంటుంది, ఆ నినాదము నిశ్చయముగా సరియైనది.

96 ఇది ఒక మాదిరిగా ఇశ్రాయేలుకు ఎలా సంభవించియున్నదో మనము, ఇశ్రాయేలు సంఘమునకు మాత్రమే, ఆ కారణమును బట్టియే ఇప్పుడు మాట్లాడుచున్నాను, సేవకులు చెప్పబడిన ఏ విషయములోనైనా సమ్మతించక పోయినట్లైతే, ప్రభువు నాకు అనుగ్రహించిన నా సంఘమునకు బోధించుటకు మాత్రమే.

97 సంఖ్యా కాండము 19వ అధ్యాయములో, మీరు ఎక్కువ సమయమును కలిగియున్నప్పుడు మీరు ఇంటికి వెళ్ళినపుడు మీరు దానిని చదవాలని నేను కోరుచున్నాను. గమనించండి, ఇశ్రాయేలు పాపము చేసినపుడు, వారు మొదటగా మెడకు కాడి కట్టని ఒక ఎర్రని పెయ్యను తీసుకొన్నారు. దాని భావము ఏమనగా, అది దేనితో విజ్జోడుగాలేదు.

98 అది ఎర్రగా యుండవలసియున్నది. అది ఎర్రని రంగు. ఒక ప్రాయశ్చిత్తపు రంగు. మీకు తెలుసా, మీరు ఎరుపును తీసుకొని, ఎరుపుగుండా ఎరుపును చూస్తే అది తెలుపుగా యుంటుంది. ఎరుపుగుండా ఎరుపును చూస్తే అది తెల్లగా యుంటుంది. ఆయన ప్రభువైన యేసు ఎర్రని రక్తము గుండా చూసినపుడు, మన ఎర్రని పాపములు హిమమంత తెల్లగా మారతాయి; ఎరుపు గుండా ఎరుపు.

ఇశ్రాయేలు సమాజమంతటి ద్వారా సాయంకాలపు సమయములో ఆ పెయ్య చంపబడింది.

మరియు అక్కడ సంఘమంతయు ప్రవేశించవలసిన ద్వారము పై దాని యొక్క రక్తమును ఏడు చారలుగా పూయవలెను, రక్తము ద్వారా ఏడు సంఘ యుగములకు ఒక మాదిరి.

99 అప్పుడు దాని దేహమును తీసుకొని కాల్చివేయవలెను, అది గిట్టలతో, చర్మముతో దాని ప్రేవులతో, దాని యొక్క పేడ తో, ఏకముగా దహించబడుతుంది.

అది ఒక పరిశుద్ధుని చేత పోగుచేయబడవలసి యున్నది, మరియు అది ఒక శుద్ధమైన స్థలములో, సమాజమునకు బయట ఉంచబడవలెను, అందుచేత ఇశ్రాయేలు దాని మాదిరిని చూడగలిగినట్లయితే! అది తప్పక ఒక శుద్ధమైన మనిషియై యుండాలి, అతడు శుద్ధుడైయున్నట్లతే అతడు దేవుని యొక్క వడపోత సాధనము గుండా రావలసి యున్నది.

ఒక పరిశుద్ధుడైన మనిషి, శుద్ధమైన చేతులతో, ఒక శుద్ధమైన స్థలములో అది యుంచబడవలెను; యెజెబెలులు, రిక్కీలు అందరు పాలుపొందుచున్న స్థలము కాదు; ప్రభు రాత్రి భోజనము తీసికొని, భర్తలు మరొకరి భార్యలతో, భార్యలు మరొకరి భర్తలతో సమస్తమును చేస్తున్నారు; డాన్సులకు పార్టీలకు వెళ్ళుచున్నారు, జుట్టుకత్తిరించుకొని పొట్టి బట్టలు ధరిస్తూ, సమస్తమూ చేయుచూ, ఇంకా క్రైస్తవులమని తమ్మును తాము పిలుచుకొనుచున్నారు. అది ఒక శుద్ధమైన స్థలములో, శుద్ధమైన చేతులతో యుంచబడాలి.

100 ఇశ్రాయేలు పాపము చేసినపుడు, వారు తప్పుచేసి యున్నామని గుర్తించియున్నారు, అప్పుడు ఈ పెయ్యి బూడిదనువారి మీద చిలకరిస్తారు. అది వేరు చేయు జలము, పాపమునకు ఒక శుద్ధీకరణము.

101 గమనించండి, అది ఇక్కడ యున్నది, ఇశ్రాయేలు ఆరాధనలో సహవాసమునకు వచ్చుటకు ముందు మొదటగా వేరు చేయు జలముల గుండా రావాలి, విశ్వాసము ద్వారా నీతికరణము; "వినుటవలన విశ్వాసముకలుగును, దేవుని వాక్యము వినుటవలన."

అప్పుడు వారు ఆ ఏడు చారలు క్రిందగా, రక్తము క్రిందగా సమాజములోకి ప్రవేశిస్తారు, అది చూపునదేమనగా, వారి పాపము కొరకు ఏదో చనిపోయి ముందుగా వెళ్లియున్నది. వాక్యమును వినుట ద్వారా వారు వేరుచేయబడియున్న, వేరు చేయుజలముల ద్వారా సహవాసము లోనికి ప్రవేశించారు.

102 ఆ క్రమము వెనుక ఆ స్థలములో మాత్రమే దేవుడు ఒక మనిషిని కలుసుకొన్నాడు. ఆయన ఇంకా ఏ స్థలము లోను అతనిని కలుసుకొనడు, ఆ క్రమము వెనుకకు అతడు రావలసియున్నది. దేవుడు ఒకే స్థలములో ఇశ్రాయేలును కలుసుకొన్నాడు.

ఈ దినమున దేవుడు ఒకే స్థలములో నిన్ను కలుసుకొంటాడు, మరియు యేసు క్రీస్తే అయన వాక్యమైయున్నాడు, వేరుచేయు జలములు, ఆయన రక్తము ఏడు సంఘ యుగములన్నిటి కొరకు చిందించబడియున్నది, అప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా ఆ సహవాసము లోనికి ప్రవేశిస్తాము. అది మాత్రమే సంఘమునకు ఇయ్యబడింది. ఓ, ఆయన ఎంత గొప్పవాడు!

103 ఇంకా మనము ఎఫేసీ 5:26ను చూడగోరుదుము, "అది వాక్యముతో ఉదకస్నానము," వేరు చేయు జలము అని చెప్పింది. అది ఏమి చేస్తోంది? అప్పుడు దేవుని యొక్క వడపోత సాధనము వాక్యమైయున్నది. వేరుచేయు జలములు "వేరుచేయు జలములు, వాక్యము ద్వారా ఉదకస్నానము," దేవుని యొక్క వడపోత.

104 అప్పుడు, నీవు సంఘము వడపోత సాధనము ద్వారా క్రీస్తులోనికి రాలేవు. సంఘశాఖ ఫిల్టర్ లేక ఒక ఆచారపు ఫిల్టర్ ద్వారా నీవు రాలేవు. నీవు పరిశుద్ధ స్థలములో ప్రవేశించగలిగే ఒకే ఒక వడపోత సాధనమున్నది; "అది వాక్య జలముల ద్వారా కడగబడుటయే." దేవుని వాక్యము ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమైయున్నది.

105 నీవు ఒక మంచి సభ్యుడవో కాదో సంఘము ఇక్కడ నీకు తీర్పు తీర్చుతుంది. వారు నీకు మంచి సమాధి కార్యాన్ని ఇస్తారు. నీ మరణ దినమున జెండాని సగము క్రిందికి దించుతారు. గొప్ప పూల గుత్తులను పంపి నీ కొరకు సమస్తము చేస్తారు. కాని నీ ఆత్మ దేవునిని ఎదుర్కొనుటకు వచ్చే విషయమైతే, అది తప్పక నిత్య జీవమును కలిగి యుండవలసి యున్నది. అది నిత్య జీవమై యున్నట్లయితే అది వాక్యములో భాగమైయున్నది. నా సొంత మాట నిన్ను త్రుణీకరించలేనట్లు- - -

నా సొంత చేయి నా చేతిని త్రుణీకరించలేదు. నా సొంత నేత్రములు నా చేతిని, నా కాలిని, నా బొటన వ్రేలును లేక నాలోని ఏ భాగమునైనా నిరాకరించదు, అవి దానిని నిరాకరించలేవు.

అలాగునే దేవుని యొక్క వాక్యములో భాగమైయున్న మనిషి, లేక ఒక స్త్రీ దేవుని యొక్క వాక్యములో ఒక భాగమును నిరాకరించలేదు, అప్పుడు స్త్రీ లారా, మీరు జుట్టు కత్తిరించుకొని దేవుని సన్నిధిలోనికి వచ్చినప్పుడు మీరు తప్పుయైయున్నారు మీరు దానిని చూస్తారా? నీవు తప్పుయైయున్నావు, దేవుని యొక్క ఫిల్టర్ ద్వారా నీవు రాలేవు, అక్కడ నీవు వాక్యజలముల ద్వారా కడగబడతావు, అప్పుడు నీవు సహవాసములో ప్రవేశిస్తావు, నీవు వచ్చావని నీవు అనుకొంటావు కానీ నీవు రాలేవు. "మనిషి రొట్టె వలన మాత్రము కాదు గానీ దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును." అది తప్పక ఆ వడపోత ద్వారా రావలసియున్నది. అప్పుడు అది ఒక నీతిమంతుని రుచిని ఇస్తుంది. 'ఏలయనగా ఆయన దాని కొరకే ఎదురుచూస్తున్నాడు, అతడిని ఏదో శుద్ధి చేయుట కొరకు ఎదురుచూస్తున్నాడు.

106 వాక్యము, దేవుని యొక్క వాక్యము, ఒక ఆలోచించు మనిషి యొక్క వడపోత సాధనమైయున్నది మరియు అది నీతిమంతుని రుచిని ఇస్తుంది. అది సత్యమని మనకు తెలుసు, అవిశ్వాసమను పాపమునంతా బయటకు వడకడుతుంది. నీవు ఈ ఫిల్టర్ గుండా వచ్చినప్పుడు అక్కడ ఎంతమాత్రము అవిశ్వాసము లేదు, ఏలయనగా అది నిజవిశ్వాసి యొక్క రుచియైయున్నది.

107 నిజ విశ్వాసి, ఏది ఏమైనను సరిగ్గాయుండాలను కొంటాడు. "మంచిది, నేను సాంఘిక హోదాలకు చెందినవాడను; నేను ఒక సంఘమునకు చెందినవాడను, పట్టణములో అతి పెద్ద సంఘమునకు చెందినవాడను" అని చెప్పడు. అది ఒక వీధి సందులో కూటమైనా నేను లెక్కచేయను, ఇంకెక్కడైనా ఒక గుడిసెలో కూటమైనా, ఒక ఆలోచించే మనిషి అతడు తప్పక దేవునిని కలుసుకోవాలని ఎరుగుతాడు. సంఘము ఏమి చెప్పినప్పటికి ఎవరు ఏమి చెప్పినను లెక్కకాదు, అతడు తప్పక దేవుని షరతుల మీద వస్తాడు, దేవుని యొక్క షరతులనగా దేవుని వాక్యమైయున్నది.

"మంచిది" వారంటారు, "దేవుని యొక్క వాక్యము."

నిశ్చయముగా అది దేవుని యొక్క వాక్యమైయున్నదని అందరూ నమ్ముతారు. ఒక జుట్టు కత్తిరించుకొన్న స్త్రీని ఎలా దాని గుండా అక్కడకు రానియ్యగలవు? నీవు ఎలా దానిని చేయబోవుచున్నావు? ఈ సిద్ధాంతమును పట్టుకొని యుండని ఒక మనిషిని నీవు ఎలా రానియ్యగలవు? చూడండి?

అది ఆలోచించే మనిషి యొక్క రుచి కాదు. కాదు. ఒక ఆలోచించే మనిషి అలాంటి దాని లోనికి దూకక మునుపు, రెండుసార్లు ఆలోచన చేస్తాడు.

108 గమనించండి, ఆ వాక్యము దానిని అది నిరాకరించదు, అప్పుడది తృప్తి చెందుతుంది, లేక అది కోర్కెయైయున్నది, అది దేని యొక్క కోర్కెయైయున్నది? మొదటి స్థానములో నిన్ను ఏది దానిని ఆశించునట్లు చేసింది? ఏలయనగా నీ అంతరంగములో ఆత్మలో నిత్యజీవమును కలిగియున్న ఒక విత్తనమున్నది, ఎల్లప్పుడు అక్కడ యుండియున్నది. లోపల యుంచబడియున్నది. "తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు, అక్కడ ఏ ఒక్కరు తప్పిపోరు."

109 ఒక ఆలోచించు మనిషి యొక్క రుచి, ఒక ఆలోచించే మనిషి దేవుని యొక్క వాక్యమును విన్నప్పుడు, "నా గొర్రెలు నా స్వరమును వింటాయి, అవి ఒక అన్యుని వెంబడించవు," ఏలయనగా అక్కడ లోపల జీవము, జీవముతో ముడి వేయబడి యున్నది.

పాపము, పాపముతో ముడివేయ బడుతుంది మరియ పాపము ఎంత వేషధారణ యైయున్నదనగా ఒకడు రక్షణ పొందనపుడు, అతడు రక్షింపబడినట్లుగా ఆలోచింపజేస్తుంది, అది వేషధారణ లోతులలోనే యున్నది.

110 సంఘసభ్యులకు సంఘశాఖా ఫిల్టర్ కావాలి, ఆ ప్రకారము వారు వారి యొక్క సొంత కోర్కెలను కలిగిన వారైనను, ఇంకా "భక్తిగల" ప్రజలుగా లెక్కించబడతారు, "ఓ అతడు ఎంతో భక్తిగలవాడు" అని వారంటారు.

111 ఆఫ్రికా దేశములో నేను ఒక దినమున అక్కడయున్నప్పుడు కొందరు చిన్న పిల్లలు ఎల్విస్ ప్రెస్లీ, పాట్ బూన్, రిక్కీ నెల్సన్, అలాంటి వారందరు పాడిన రాక్ అండ్ రోల్ పాటలను గూర్చి మాట్లాడు కొనుచున్నారు, నేనన్నాను, "వారు ఒక దేశదిమ్మరుల గుంపు."

ఒక చిన్న పాప అన్నది, "ఎందుకు, అతడు చాలా భక్తి పరుడు."

112 నేనన్నాను, "యూదా కూడా ఆలాగేయున్నాడు," "యూదాకి ముప్పది వెండి నాణెములే వచ్చినవి, ఎల్విస్ ప్రెస్లీ కి కోట్ల రూపాయలొచ్చినవి," చూడండి, "వారిద్దరూ వారి యొక్క జ్యేష్ఠత్వమును అమ్ముకొన్నారు." చూడండి, నేనన్నాను, "ఈ దేశమునకు ఎంతో హీనముగా అచ్చియున్న దివాళాకోరులైన బాకీదారులు." ఇంకను సరిగ్గా సిగరెట్టు ఫిల్టర్ వలె మోసగించుచున్నారు. ఈ సంఘశాఖలు ఆ సభ్యులను లోనికి రానిచ్చుచున్నారు, వారు తప్పక దేవుని పాటలు పాడకూడదని ఒక చట్టము యుండాలి, అది చేయుట తప్పక చట్ట వ్యతిరేకమైయున్నది.

కాని మొత్తము ఒక గొప్ప వేషధారణ కుప్పగా మారింది, ఈ రోజున అక్కడే వారు నిలిచియున్నారు, నిజమైన ఆత్మ చెపుతుంది [టేపు మీద ఖాళీయున్నది——ఎడి] నీవు లోకమును గాని లోకము లో యున్న వాటిని గాని ప్రేమించినట్లైతే కనీసము దేవుని ప్రేమ నీలోయుండదు."

113 చూడండి, రాక్ అండ్ రోల్ సంగీతము దేవుని దైయున్నదని నీవు చెప్పలేవు, రాక్ అండ్ రోల్ లోకమునకు సంబంధించినదైయున్నది. ఆ డాన్సులలో దేనిని వడకట్టినా...అవి మురికి రోత కార్యములు, అవిలోక సంబంధమైనవి. అవన్నియూ లోక సంబంధమైనవే.

జుట్టు కత్తిరించుకొన్న ఒక స్త్రీ, దేవుని సంబంధి అని నీవు చెప్పలేవు. అది కాదని బైబిలు చెపుతుంది. అది లోక సంబంధమైన మురికియైయున్నది. ఈ లోకమును రవ్వంత ప్రేమించినా దేవుని ప్రేమ కనీసము నీలో లేదు. చూడండి.

114 అది ఏమిటి? సరే ఏది దానిని లాగుకొనుచున్నది? అంతర్యములో యున్నదేదో దానిని లాగుకొనుచున్నది. బయట నుండి నీ మూలమును ఆత్మలాగు కొనుచున్నది, మనస్సు గుండా నీ ఆత్మలోనికి లాగుకొనుచున్నది, ఆత్మ, లోకమును ప్రేమించినట్లయితే, అది చచ్చిపోయింది. అది ఎంత అభిషేకించ బడినప్పటికి, ఇక్కడ మరియు అక్కడ ఎంతనీతిగా యున్నప్పటికి లెక్క కాదు, *అంతరంగములో* అది చచ్చిపోయింది. "ఏలయనగా లోకమును గాని లోకములో యున్న వాటిని గాని ప్రేమించినట్లైతే దేవుని ప్రేమ కనీసము నీలో లేదు," నీవు ఎంత భక్తిగా యున్నప్పటికి లెక్కకాదు.

115 నిజమైన వడపోత సాధనము, ఆ విధానములో దేవుని యొక్క యధార్థతను తప్ప, వాక్యమును తప్ప, నిజమైన ఆత్మలోనికి దేనిని రానియ్యదు, అన్నిటిని బయట వదిలేస్తుంది.

116 బయటకు ఏశావు వలె వారు బాగున్నారు, ఏశావు బయటకు భక్తిగల వాడుగా యున్నాడు. అది మతమునకు వచ్చినప్పుడు యాకోబు కంటే అతడు ఎంతో భక్తిపరుడుగా కనబడ్డాడు. అతడు యాకోబు కంటే చాలా మంచి మనిషిగా కనపడ్డాడు, కానీ అతని అంతరంగములో అతడు ఏమైయున్నాడో అదే యైయున్నాడు, అతడు బయటకు భక్తి పరుడుగాయున్నాడు, కానీ అతని ఆలోచన వడకట్ట బడలేదు. అతడు తన జన్మహక్కును గూర్చి సరిగ్గా ఆలోచించలేదు, జ్యేష్ఠత్వమనగా భావము దేవుడు, దేవుడు చెప్పినంత మట్టుకు అది చేస్తుందని అతడు తలంచలేదు, అక్కడ అతడు యుండగా అన్నాడు, "నేను

ఆకలితో యున్నాను, ఆ పాత జన్మ హక్కును గూర్చి అది ఏమి భేదముంది? నీవు కోరినట్లైతే దానిని తీసుకొనుము." ఓ మై, చూడండి?

"నేను సంఘమునకు వెళతాను, నీవు ఎంత మంచివాడవో నేనునూ అంతే, నా సంఘశాఖ, ఎందుకు, ప్రపంచములోనే అతిపెద్దదైయున్నది, నా తల్లి దానికి చెందియున్నది, నా తండ్రి దానికి చెందియున్నాడు, అంతా అది, ఇది, మరొకటి అంటారు, నా కాపరి చదువుకొన్నాడు, అతడు అదీ, ఇదీ కలిగియున్నాడు." అది అతనిని అంతే దూరముగా దేవుని నుండి యుంచుతుంది, అది ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము కాదు.

అది ఆలాగైయుంటే ఎలా పేతురు ఆలాగున యుండి, ఎలా అలా యుండి యుండేవాడు, కనీసము అతడు తన పేరును కూడా వ్రాయలేడు, కాని అతడు ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును కలిగియున్నాడు, గమనించండి. ఓ, మై!

117 ఆ జన్మ హక్కు అది దేవుడు ఏమి చేస్తుందని చెప్పాడో దాని భావమును గూర్చి ఏశావు తలంచలేదు, జీవము మరణము యొక్క భేదము అదియే, కాబట్టి హవ్వవలె, యూదా వలే, నాగరికత జ్ఞానము యొక్క రుచి కొరకు, వారి జ్యేష్ఠత్వము అమ్మి వేసుకొన్నారు. దాని కొరకే హవ్వ తన జన్మ హక్కును అమ్ముకొన్నది. ఆమె కొంచెము శాస్త్రీయ జ్ఞానము యొక్క రుచి కొరకు, కొంచెము లోక సంబంధమైన జ్ఞానము యొక్క రుచి కొరకు, ఒక మంచి సంఘము కొరకు, ఈ రోజున పిలవబడినట్లుగా, కొంచెము ఒక ఉన్నత శ్రేణి ప్రజలుగా పిలువబడుటకు, ఆమె దానిని అమ్ముకొన్నది, చూడండి?

యూదా తన జ్యేష్ఠత్వపు హక్కును ముప్పయి వెండి నాణెముల కొరకు అమ్ముకొన్నాడు, మరియు కొన్ని అధికమైన రూపాయలు సంపాదించాడు. "నా సంఘము నాకు బాగా ఇక్కడ జీతమిస్తుంది, అందుకే నేను ఇక్కడనే బోధిస్తాను." చూడండి. "నేను ఒక బోధకుడైనట్లైతే, మంచిది..."

118 వారన్నారు, "బ్రాన్హాం సోదరుడా, ఆ వర్తమానము సత్యము అని మేము నమ్ముతాము, కానీ దానిని మేము అంగీకరించలేము. మేము అంగీకరిస్తే, ఎందుకు, మేము ఎక్కడ బోధించాలి?" హా! లోకము. సోదరుడా, అదే ఒక కాపరి క్రింద నుండు పేట. నిశ్చయముగా, "బాగున్నది, కారణమేమనగా సోదరులలో ఎవ్వరూ నన్ను బలపరచరు." నన్ను బలపరచుటకు నేను యేసుకొరకే చూస్తున్నాను, కారణము దాని ప్రక్కన ఆయన నిలబడ్డాడు, దానిని చెప్పియున్నవాడు ఆయనే.

119 నిజమైన జ్యేష్ఠత్వము రక్తము, వాక్యము ద్వారా బయటకు వడకడుతుంది; పాపమునంతా, లోకమును, సంఘమును, శాఖలను, వర్గములను, బయట విడిచి పెడుతుంది. విద్య, నాగరికత, సంఘము, శాఖా విధానము, పద్ధతి, అన్ని రకములైన పాపములు, దేవుని యొక్క కొలమానములో అలోచించే మనిషి, ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును తీసుకొన్నప్పుడు, అవన్నియు బయట విడవబడతాయి.

120 ఒక మనిషి అతని యొక్క జీవమును దేవుని ఫిల్టర్ గుండా లాగుకొనుచున్నప్పుడు, అక్కడ దానిలో ఏదియూ విడవబడదు. గమనించు, ఇక్కడ నీ జీవితమంతయూ పాపముతో కలగలుపైపోయింది, ఏలయనగా నీవు, "పాపములో పుట్టి అతి క్రమములో రూపుదిద్దబడి, అబద్ధములాడుచూ లోకములోనికి వచ్చియున్నావు."

సహోదరుడు మెక్ కల్లో చెప్పినట్లుగా, నేను ఒక విషయమును చెప్పబోవుచున్నాను. నా మాట వినండి.

121 నీవు ఈ లోకము లోనికి వచ్చినపుడు నీవు పాపములో పుట్టియున్నావు. ఒక పోరాడే అవకాశముతో కనీసము నీవు రాలేదు. నీవు "పాపములో పుట్టి అతిక్రమములో రూపు దిద్దబడి, అబద్ధములాడుచూ లోకములోనికి వచ్చియున్నావు," నీ సొంత మనస్సులో

పాపపు కోర్కెతో, పాపమును ప్రేమించు వాడవైయున్నావు, కారణము నీవు పాపము లో పుట్టియున్నావు. నీకు అవకాశము లేదు.

కానీ నీ లోపట అంతరంగములో నీవు ఇక్కడకు వచ్చినపుడు, ఎక్కడో ఏదో లాగుకొనునది అక్కడ యున్నది. నీవు ఎరిగియున్నట్లయితే, అది ఏదో అక్కడ, ఎక్కడో దేవుడు యున్నాడని చెప్పియున్నది, మరియు నీవు ఆయన వాక్యమును చదివావు, తరువాత నీవు సంఘమును తీసుకొన్నావు, బాగుగా యుండాలని వారి ఆలోచనలను తీసుకొన్నావు, అప్పుడు నీవు ఎన్నడూ ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును తీసుకొనలేదు. కానీ నీవు దేవుని యొక్క ఫిల్టర్ ను వాడినపుడు, అది ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్, కారణము, "మిగిలిన ఇతర ఫిల్టర్లన్నీ గతించి పోతాయి, కానీ నాది గతించదు." దేవుని యొక్క ఫిల్టర్ ను తీసుకొని నీవు జీవమును లాగుకొనుచున్నప్పుడు, నీ కోర్కెలను దేవుని యొక్క ఫిల్టర్ ద్వారా లాగుకొనుచున్నపుడు, ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్, అక్కడ పరిశుద్ధాత్మ తప్ప ఏదీ మిగలదు.

122 ఇప్పుడు నీవు పరిశుద్ధాత్మ యొక్క ఋజువు కోరినట్లైతే అది అక్కడే యున్నది. నీ యొక్క ఆత్మ దేవుని యొక్క వాక్యముతో వరుసగట్టినపుడు, ప్రతి సందర్భములో అది ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము గుండా లాగుచున్నదని అది చూపుతుంది, దేవుని యొక్క వడపోత సాధనము.

123 గమనించండి, అది దేవుని యొక్క వడపోత యేనా, ఆయన అన్నాడు, "వాక్య జలముల ద్వారా మనము కడుగబడియున్నాము."

దేవుడు ఏదెను తోటలో ఆదాము మరియు హవ్వలకు ఒక ఫిల్టర్ ను ఇచ్చియున్నాడు, ఆయన అన్నాడు, "ఇక్కడయున్న వాటి నుండి దేనినీ మీరు లాగుకొనవద్దు." కానీ సాతాను దానిలోనికి రంధ్రమును చేసింది, అన్నది, "ఓ! అది కొంచమే, ఏ హాని చేయదు." కేవలము దాని ద్వారా ఒక చుక్క, అప్పుడు అది అంతయూ మానవాళిని మరణము లోనికి ఉంచింది.

124 అది తీసుకొనేది అంతవరకే, కొంచెము నికోటిన్ రుచి, అప్పుడు వారి పని ముగించబడింది.

125 పరిశుద్ధాత్మ తప్ప అక్కడ ఏదీ మిగలదు.

126 అది చూపునదేమనగా నీ అంతరంగములో యున్న, ఆ ముందు నిర్ణయించబడిన విత్తనము, అది నీవు దేవుని కొరకు ఆకలిగొనునట్లు చేస్తోంది. "తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ, విమోచించుట నాకు ఇచ్చియున్నాడు; వారు నాతో కల్వరిలో చనిపోయారు; వారు పునరుత్థానములో నాతో లేచియున్నారు. ఆయన నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు. వారు శరీరములో ఉంచబడతారు. కాలైతే కాలున్న చోట, చేయి, ముక్కు, నోరు అది ఏ భాగమైయున్నప్పటికి, వారు నా యొద్దకు వస్తారు." ఓ. మై!

127 అక్కడ లోక పాపమంతయు నిజముగా వడకట్ట బడింది. లోక ప్రేమ చచ్చిపోయింది. మరియు ఆత్మ ఒకే ఒక దానిని లాగుకొనుచున్నది. అది ఇక్కడ యున్నది. గుర్తుంచుకోండి. దానిని మర్చిపోవద్దు. బయట టెలిఫోనులలో యున్న వారందరూ దీనిని మీ మనస్సులో యుంచుకోండి. ఒక ఆలోచించే మనిషి, ఆలోచించుట ప్రారంభించినపుడు, అతడు దాని గుండా చేదుకొనుచున్నప్పుడు, పరిశుద్ధాత్మ తప్ప మరి ఏదియు దానిలోనికి రాదు.

అది ఏమిటి? అది జీవపు అంకురము, ఆది నుండి యున్న వాక్య విత్తనము, ఆది నుండియూ నీవు దేవునిలో యుండియున్నావు, అక్కడ నిలబడి వాక్య జీవమును చేదు కొనుచున్నావు. ముందు నిర్ణయము ద్వారా విత్తనము నీ హృదయములో యున్నది. హల్లెలూయ! దేవుని యొక్క ముందు జ్ఞానము ద్వారా, ముందు నిర్ణయము ద్వారా,

విత్తనము ఇది వరకే అక్కడ యున్నది. అది చేదుకొనుచునప్పుడు వాక్యమును తప్ప మరి దేనిని దాని గుండా రానియ్యదు.

అప్పుడది ఆలోచించే మనిషి యొక్క రుచియైయున్నది. నీతిమంతుడు, పరిశుద్ధుడు, యేసు క్రీస్తు నిన్న, నేడు, నిరంతరమూ ఏకరీతిగా యున్నాడని చూస్తాడు. అక్కడ అంత రంగములోకి ఏమి వచ్చి యున్నది? వాక్యము, అది హృదయములో యున్నది. "నీ ఎదుట పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొనియున్నాను."

అది ఏమిటి, వాక్యము ద్వారా అది చేదుకొనుచున్నది? అక్కడ ఒక్కటి మాత్రమే వాక్యముగుండా వెళుతుంది. అదియే పరిశుద్ధాత్మ. అది ఒక్కటి మాత్రమే వాక్యముగుండా వెళుతుంది, అదియే పరిశుద్ధాత్మయై యున్నది. ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ ఒక పరిశుద్ధుని రుచిని ఇస్తుంది.

128 అతడు పరలోకపు విషయములను రుచి చూసియున్నాడు. అతడు తన హృదయములో దేవుని వాక్యమును కలిగియున్నాడు, అది అతని ముందు ప్రత్యక్ష పర్చబడుటను అతడు చూస్తాడు. అతని పూర్తి ఆత్మ దానిలోనికి చుట్టబడి యున్నది, లోకము మరియు అన్ని సంగతులు అతని చుట్టూ చనిపోయినవి.

129 ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్, ఇప్పుడు మతము, మతమును వడకట్టుటను గూర్చి నేను ఆలోచిస్తాను, ఒక ఆలోచించే మనిషి ఫిల్టర్ ఒక పరిశుద్ధుని రుచిని ఇచ్చినప్పుడు, అది అతని రుచిని తృప్తి పరుస్తుంది, యేసు క్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని అతడు చూస్తాడు, అది అక్కడే యున్నది. ఆయన చేసిన అవే కార్యములను చేస్తూ తిన్నగా ఆయనను మన ముందు చూస్తాము, అది ఒక పరిశుద్ధుని రుచిని ఆలోచనను తృప్తి పరుస్తుంది.

130 అతడు మరణము లో నుండి జీవము లోనికి దాటియున్నాడని ఎరిగియున్నాడు, వాక్యము ఋజువు చేయబడుటను, అది సత్యమని నిర్ధారణ చేయబడుటను, అతడు ప్రేమిస్తాడు, ప్రతియుగములో ఆయన దాని కొరకు కనిపెట్టుచున్నాడు. ఏలయనగా అతడు ఒక పరిశుద్ధ మనిషి మరియు దేవునిని చూడాలనే ఆశను అతడు కల్గియున్నాడు, ఇతరులైతే సంఘము లో చేరాలని కేవలము కోరుకొనుచున్నారు, ఈ మనిషి దేవునిని చూడగోరుచున్నాడు. అతడు ఆయనను ఒక ఆచారముల గుంపులో చూడడు, అతడు ఆయనను పెద్ద పైపు ఆర్గానులలో చూడడు, లేక పెద్ద సిలువలలో లేక ఉన్నతమైన దేవాలయములలో చూడడు, లేక మెరుగు పెట్టబడిన కాలర్లు చుట్టూ వేసుకున్న వేదాంత పండితునిలో అతడు ఆయనను చూడడు, అతడు ఆయనను వేదాంతపండితునిలో, వేదాంతములో చూడడు, వాక్య ఋజువులోనే అతడు ఆయనను చూస్తాడు.

వేచియుండు మంటలలో నేను ఆయనను చూశాను.

ఆయన రాకడ యొక్క మహిమను నా కన్నులు చూసియున్నవి;
ఉగ్రత కొరకు నిలువ చేయబడిన ద్రాక్షల గానుగను ఆయన త్రొక్కుచున్నాడు.
ఆయన భయంకరమైన ఎగిరిపడుచున్న ఖడ్గములో క్లిష్టమైన మెరుపులను వదిలాడు;
ఆయన సత్యము ముందుకు కదము త్రొక్కుచున్నది. (అంతము వరకు అది వెళుతుంది. అవునండి.)

131 నా భావమును మీరు చూశారా? ఒక ఫిల్టర్...లేక ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము. దేవుని సన్నిధిలో నిలబడగోరుచున్న ఒక మనిషి, దేవుని యొక్క ఫిల్టర్ ఏది? ఆయన వాక్యము, "దానిని తిను దినమున నీవు నిశ్చయముగా చచ్చెదవు." బయట ఏమి సంభవించుచున్నదో దానిని లెక్క చేయవద్దు. ఆ వాక్యమును నీవు దాటవద్దు.

“వాక్యజలములో కడగబడుట,” ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము. ఒక సంఘశాఖ కాదు, ఒక ఆచారము కాదు, ఒక సంఘము కాదు, ఒక దేవాలయము కాదు కానీ ఒక అలోచించే మనిషి యొక్క ఫిల్టర్, కారణము నీవు వాక్యము ద్వారా తీర్పు తీర్చబడతావు, ఒక అలోచించే మనిషి దానిని ఆలోచన చేస్తాడు. ఒక బుద్ధిలేని వాడు లేక లోక రుచిని కలిగిన వాడు, దేనినైనా ఒక ప్రత్యామ్నాయంగా తీసుకొంటాడు. ఒక యధార్థమైనది అక్కడయుండగా ప్రత్యామ్నాయము ఎందుకు?

132 ఆలోచించు, ఒక్క నిమిషము ఆలోచించు, ఒక స్త్రీ పెదవులకు రంగు వేసుకొని భాషలతో మాట్లాడుచున్నది, ఇంకా సంఘము దానిని పట్టుకొని, అది పరిశుద్ధాత్మకు రుజువని చెపుతుంది.

133 లేక ఒక వేదాంత పాఠశాల నుండి వచ్చిన బోధకుడు లేక బైబిలు పాఠశాల నుండి వచ్చి, త్రిత్వ బాప్తిస్మమును వాడుచున్నాడు. వాక్యముతో రాజీ పడుచున్నాడు, లేక ఏదో ఆచారముతో లేక సంఘశాఖతో రాజీ పడుచున్నాడు. అది ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ యేనా? సోదరుడా, అది నేను చూసే మార్గములో కాదు, అది ఒక బుద్ధిహీనుడు, దాని ద్వారా లాగుకొనుచున్నాడు, అది సత్యము. నీవు దానిని ఊహించగలవా, దేవుని వాక్యమును అతని ఆత్మకు వడపోత సాధనముగా వాడుటకు బదులుగా, దేవుని యొక్క వాక్యమును వడపోత సాధనము బదులుగా, ఆ పాత సంఘశాఖ చెత్తను తనమీద వేసికొనుచున్నాడు, అప్పుడు అతడు అంతా కాలుష్యమై పోయాడు, మానవ సిద్ధాంతములు అతనిలో ఎక్కించనివ్వండి, వాక్యమును అతడు అశ్రద్ధ చేస్తున్నాడు, “దరిదాపుగా ఎన్నుకొన్న వారిని సహితము మోసపుచ్చునట్లుగా.”

అతడు తన సొంత ఆత్మలోనికి చేదుకొనుటకు కలిగియుండగా. ఒక ముందుగా నిర్ణయించబడిన విత్తనము- - -దీనిని తప్పిపోవద్దు. ఆ ముందు నిర్ణయించబడిన విత్తనము అక్కడ లేక పోయినట్లయితే, అది దాని నుండి చేదుకొనదు. ఏలయనగా అది దాని సొంత కోర్కెను చేదుకొంటుంది.

134 ఒక పొగత్రాగే వ్యక్తి, పొగత్రాగే వ్యక్తి యొక్క రుచిని కోరినట్లైతే, అతడు ఆ పీకను పట్టుకొని- - -అతడంటాడు, “నీ వ్రేలిని పీల్చుము,” అతడు నిలబడి అతని వ్రేలిని అక్కడ పీల్చు చున్నాడు [సోదరుడు బ్రాన్హాం ఉదహరిస్తూ తన వ్రేలిని పీల్చుచున్నాడు——ఎడి]

135 ఎందుకు, అతడంటాడు, “అది చులకనగావుంది,” ఎందు చేత? అది అతని యొక్క నికోటిన్ రుచి, కాబట్టి అతడు ఒక ఆలోచించే మనిషి కాదు, చూశారా? “నేను పొగాకును రుచి చూడగోరుచున్నాను, నేను దేనిని రుచి చూచుటలేదు అంటావు.”

136 అతనికి బట్టలు పిన్నును ఇచ్చి దానిమీద పీల్చనీయమనండి. చూడండి? నిశ్చయముగా, దాని మీద అతనిని పీల్చనిమ్ము. అతడంటాడు, “నేను దేనినీ రుచిచూచుటలేదు,” అలాగైతే నీవు దేని కొరకు పీల్చు చున్నావు? నికోటిన్ రుచి చూసే కోర్కెను నీవు కలిగియున్నావు.

నీవు సంఘము యొక్క సిద్ధాంతము పై పీల్చుచున్నప్పుడు, స్త్రీలైన మీరు ఇంకనూ జుట్టు కత్తిరించుకొంటారు, ముఖమునకు రంగులు వ్రాస్తారు, లైంగికముగా కనబడే బట్టలు ధరిస్తారు, పురుషులైన మీరు వారివైపు చూస్తారు, ఈ కార్యములన్నీ, మీరు అదే చేస్తూ ముందుకు కొనసాగుతారు, అది ఏమిటి? దానిలో ఏమియున్నది? లోకము ఇంకా దానిలో యున్నది. నీవు ఒక రుచిని కలిగియున్నావు, నీవు ఒక రుచి కొరకు దానిని లాగుతున్నావు.

137 “నేను ఈ సంఘమునకు వెళతాను, దాని పేరే వారు పిలవరు, వారు దానిని గూర్చి దీనిని గూర్చి ఏమియూ చెప్పరు, వీటిలో ఏవియూ అక్కడ పైకి తేబడవు. మా బోధకుడు దాని కంటే ఎంతో విశాల హృదయము గలవాడు. మేము అలాంటి కార్యములను

గూర్చి చెప్పము." అది ఏమిటి? నీవు పీల్చుట కొరకు లోక సంబంధమైన రుచిని కలిగియున్నావు, నిజము.

138 కానీ ఒక ఆలోచన చేయు స్త్రీ అలాంటి దానిని తీసుకొనదు. ఆమె పరిశుద్ధముగా యుండాలని ఆమెకు తెలుసు. నీవు ఒకే దాని గుండా మాత్రమే చేదుకొంటావు. అదే దేవుని వాక్యము, ఆత్మయైయున్నది, బ్రతికింపచేయు శక్తి, నీలో యున్న వాక్యమును దానికై దానిని జీవింప చేసి, నీవు జీవించుచున్న యుగములో యేసు క్రీస్తును ప్రత్యక్షపర్చుతుంది. హల్లెలూయ! సోదరుడా, అది సత్యము కాని యెడల సత్యమేమిటో నాకు తెలియదు, అది సత్యము కాని యెడల నేను నా మనస్సును కోల్పోయాను.

139 అది నీ హృదయములో యున్న వాక్యమే, అక్కడ దానికై అది ముందుగా నిర్ణయించబడి, చేదుకొనుచున్నది. అది లోకమును బయటకు ఉమ్మివేస్తోంది. అది దానికి అవసరము లేదు, కానీ అది వాక్యము నొద్దకు చేరుకొన్నప్పుడు, అది చేదుకొనుట ప్రారంభిస్తుంది. అది వాక్యముగుండా చేదుకొనుచున్నప్పుడు, అది వాక్యమును బ్రతికింప చేయు వాక్యము గాక మరి ఏదియు కాదు.

140 అప్పుడు ఒక ఆలోచించే భక్తిగల మనిషి యొక్క ఫిల్టర్ వాక్యమైయున్నది, అది అతని హృదయములో యున్న పరిశుద్ధమైన రుచిని తృప్తి పరుస్తుంది. ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్, ఒక పరిశుద్ధుని రుచిని ఇస్తుంది. ఓ, మై, మనము దేనిలోనికి వెళ్ళాము.

141 అతని ఆత్మ కొరకు దేవుని యొక్క ఫిల్టర్ ను వాడుటకు బదులుగా, ఖచ్చితముగా పొగాకు కంపెనీలు మిమ్ములను సిగరెట్లు త్రాగుటకు మోసము చేస్తున్నట్లు, ఏదో సంఘశాఖ, లేక సిద్ధాంతము ద్వారా, సాతానుడు అతనిని మోసము చేయనిచ్చుచున్నాడు. మీరు ఎక్కువ సభ్యులను పొందుతారు అంతమట్టుకే.

ఓ, దీనిని చెప్పి కొద్ది నిముషాలలో నన్ను ముగించనివ్వండి.

142 గ్రుడ్డి లవొదికయ, మనము ఎంత గ్రుడ్డిగా మారగలము, గ్రుడ్డి లవొదికయ, ఈ యుగములోని గ్రుడ్డి వారిని నడిపించుచున్నది. అబద్ధపు వేషధారణ క్రింద, అబద్ధపు ఆచారముల క్రింద, అబద్ధపు సిద్ధాంతముల క్రింద, అబద్ధపు సంఘశాఖల క్రింద, అబద్ధపు సిద్ధాంతముల పుస్తకముల క్రింద యున్నది. ఓ గ్రుడ్డి లవొదికయ, గ్రుడ్డివారిని నడిపించుచున్నావు, మీరందరూ గుంట లోనికి పడతారు.

143 బోధకుడా, ఈ రాత్రి నీ ఫిల్టర్ ను మార్చుకొనుము, సిద్ధాంతములు మరియు ఆచారముల సంఘశాఖా సంబంధమైన నికోటిన్ ను, నీ పద్ధతి లోనికి లాగుకొనవద్దు, అదే యేసు అన్నాడు. "ఎవడైను దానికి ఒక మాటను కలిపినను లేక ఒక మాటను దాని నుండి తీసివేసినను," వారు దీనికి మరియు దానికి నమ్మకముగా యున్నంత కాలము, ఈ ఆచారములను పాటిస్తున్నంత వరకు, నీవు నీ సంఘములో స్త్రీలు దానిని చేయుట పరవాలేదని, ఆ పురుషులు అది చేయుట పరవాలేదని, ఇవన్నీ అది మరియు వేరొకటి; చెపుతున్నప్పుడు, నిన్ను గూర్చి నీవు సిగ్గు పడుటలేదా?

"గ్రుడ్డి పరిసయ్యులారా," అని యేసు అన్నాడు.

144 "గ్రుడ్డి పరిసయ్యులారా," అని యేసు కేక వేసినట్లుగా, నా సొంత హృదయములో పరిశుద్ధాత్ముడు "గుడ్డి లవొదికయ! అని మొరపెడుతుంది, ఎన్నోసార్లు దేవుడు మీకు ఉజ్జీవమును ఇచ్చాడు! కానీ ఇప్పుడు నీ సమయము వచ్చింది. అది ఇప్పుడు చాలా ఆలస్యమైంది, దేవుడు నీ యొద్దకు పంపిన ప్రజలను నీవు ఎలా ఎగతాళి చేసి నవ్వియున్నావో! కాని ఇప్పుడు నీ సమయము వచ్చింది. ఓ, అమెరికా దేశమా, అమెరికా దేశమా, కోడి తన పిల్లలను రెక్కల క్రిందికేలాగు చేర్చుకొనునో, దేవుడు మిమ్మును చేర్చుకొనేవాడు, కాని మీరు ఒల్లకపోతిరి." ఇప్పుడు ఈ స్వరము తీరము నుండి తీరమునకు, ఉత్తరము నుండి దక్షిణానికి, తూర్పు నుండి పడమరకు వెళ్ళుచున్నది.

దేవుడు ఎలా మిమ్ములను చేర్చుకోవాలనుకొన్నాడో, కానీ మీరు ఒల్లక పోతిరి, ఇప్పుడు నీ సమయము వచ్చింది.

145 దేశములు బ్రద్దలగుచున్నవి, ప్రపంచము తునాతునకలైపోతున్నది, దానిలోని పదిహేను వందల మైళ్ళ ముక్క, నాలుగు వందల మైళ్ళు వెడల్పుగా మునిగిపోతుంది, నలుబది మైళ్ళ లోతుకు, అదిగో ఆ గొప్ప ప్రమాదము ఈ దినములలో ఒక దినమున, ఆ అలలు తిన్నగా కెంటక్కీ రాష్ట్రాన్ని పేల్చివేస్తాయి. అది సంభవించినపుడు అది ప్రపంచమును ఎంత కఠినముగా కదిలించి వేస్తుందంటే, దాని శిఖరము పై నున్న సమస్తము క్రిందకు కదిలిపోతాయి.

146 ఓ, యుగముల బండలో నన్ను దాయుము! దేవా, నన్ను, నన్ను. దేవా, నా మీద ఊదుము. సజీవుడైన దేవుని ఆత్మను నా మీద ఊదుము. దేవుని యొక్క ఫిల్టర్ ను తీసుకొని దానిక్రింద జీవింపనిమ్ము. ప్రభువా, పరిశుద్ధాత్మ యొక్క తాజా గాలిని ప్రతిరోజు నా ఆత్మ లోనికి నన్ను పీల్చనిమ్ము, నేను నీకు వ్యతిరేకముగా పాపము చేయకుండునట్లు, ప్రభువా ఊదుము, పరిశుద్ధాత్ముడా, నా మీద ఊదుము.

147 దేవుని వాక్యమును నా హృదయములో నాటనిమ్ము, మరియు దాని నుండి కుడికి గాని ఎడమకు గాని నేను తిరగక, నా జీవిత కాలమంతయూ దానికి నమ్మకముగా యుండునట్లు నన్ను తీర్మానము చేయనిమ్ము. ఓ తండ్రివైన దేవా, అలాగైతే ఆ మాటలు బ్రతికించబడునట్లు, నా ముందున్న వారికి నేను యేసు క్రీస్తును ప్రత్యక్షపర్చునట్లు, పరిశుద్ధాత్మ జీవమును నా పైన క్రుమ్మరించుము, అది సంభవించుటకు నేను ఎదురుచూస్తున్నాను, అదే నా ప్రార్థన.

148 ఓ, మై, ఆ సంఘములో ఈ రోజున వారు ఎలా చేస్తారో గమనించండి, ఆ సంఘశాఖల ఫిల్టర్ ద్వారా, ఐక్య సంఘశాఖల ఉద్యమము లోనికి వారిని పీల్చుచున్నారు, ఎందుకు, అది వారికి వారి యొక్క హృదయ వాంఛను, సంస్థ వాంఛను ఇస్తుంది. వారు సంస్థ కొరకు రుచిని కలిగియున్నారు, వారు దానిని చేస్తారు.

149 దేవుడు ఒక ఉజ్జీవమును పంపిన ప్రతిసారి వారు ఏమి చేశారు, వారు దానిని శాఖగా చేశారు. అది నిజమేనా? కాబట్టి వారు, వారి జాతి ఫిల్టర్ ను కలిగియున్నారు, ఏలయనగా వారు గొప్ప రుచిని కలిగియున్నారు. ఇప్పుడు దేవుడు వారికి వారి యొక్క ఆశ యొక్క రుచిని ఇవ్వబోవుచున్నాడు. ఆయన వారికి ఇవ్వబోవుచున్నాడు. వారు తిన్నగా వారిని ఐక్య సంఘముల ఉద్యమము లోనికి పీల్చుచున్నారు, అప్పుడు వారి సంస్థాగతమైన రుచిని పొందుతారు. అది వచ్చుట వారు కలిగియున్నారు.

150 ఓ, లవొదికయ సంఘమా, ఈ యుగమును బట్టి, వారి యొక్క తంత్రములను బట్టి మోసపోవద్దు. ఓ పెంతెకొస్తు, నీవు లవొదికయ లోనికి వెళ్ళిపోయావు. లవొదికయలో భాగమైయున్న నీవు, సంఘము చచ్చిపోయింది. మెథడిస్టు ద్వారా, బాప్టిస్టు ద్వారా, ప్రెస్బిటేరియన్ ద్వారా, ఆచారకాండ రూపములో చనిపోయింది. కానీ పెంతెకొస్తు వారైన మీరు అప్పుడప్పుడు "ఆమేన్," చెప్పుమీరు, వేదిక పై సంగీతము వాయిస్తూ, అంతటా జుట్టు కత్తిరించు కొన్న స్త్రీలను కలిగియున్నారు, ఇంకనూ దైవిక స్వస్థతను నమ్ముచున్నారు. ఎన్ని మారులు నేను మిమ్ములను తీసుకొన్నాను, కానీ మీరు మరొక ఫిల్టర్ ను, ఒక శాఖాసంబంధమైన ఫిల్టర్ ను తీసుకొన్నారు, ఎన్ని సార్లు దేవుడు మిమ్ములను తీసుకొన్నాడు.

151 అది ఎంత మోసకరముగా యున్నది! మత్తయి 24:24 లో యేసు దానిని చెప్పాడు… "సాధ్యమైతే ఏర్పరచబడ్డ వారిని సహితము మోసపుచ్చునంతగా. హవ్వవలె నీవును ఎంత దగ్గరగా యున్నావు, నీ సంఘ శాఖ దానిని స్వీకరించనందున నీవును ఒకటి రెండు మాటలను విడిచి పెట్టుచున్నావు. అది తీసుకొనేది అంతమట్టుకే, అది పూర్తి వాక్యమును

తీసుకోనట్లే యున్నది. ఏలయనగా ఒక చిన్న విషయములో అభ్యంతర పడినయెడల, మొత్తమునకు అపరాధిగా యుంటాడు," ఓ!

152 పెంతెకొస్తు, పెంతెకొస్తు, నీ ఆలోచనలు దేవుని ఫిల్టర్ గుండా వెళ్ళనిమ్ము. నీ సంఘ శాఖా కలల ద్వారా కాదు, అప్పుడు ఒక పరిశుద్ధుని యొక్క రుచితో నిజమైన పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముతో నీవు బయటకు వస్తావు.

153 తన భార్య జుట్టు కత్తిరించుకొనుటకు, పొట్టి బట్టలు ధరించుటకు, పురుషుని వస్త్రములను ధరించుటకు, అనుమతించు ఒక పురుషుడు, ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ గుండా వచ్చి యుంటాడంటారా, ఒక పురుషుడు అలాంటి కార్యమును చేయుటను మీరు ఊహించగలరా?

154 వేదిక మీద నిలబడిన ఒక బోధకునికి, సంఘము మంచిగా జీతమును చెల్లించి, అతనిని "డాక్టర్, సోదరుడు, రెవరెండ్," అనిపిలుస్తూ, అతని వీపును నిమురుచూ, అతనిని అన్ని పార్టీలకు, స్త్రీ పురుషులు కలసి స్నానము చేసే స్థలములకు, సముద్ర తీరములకు సంఘము అతనిని తీసుకొని వెళ్లుచున్నప్పుడు, ఆ మనిషి, ఒక ఆలోచించే మనిషి ఫిల్టర్ గుండా వచ్చియున్నాడని మీరు ఉహించగలరా?

155 వేదిక మీద నిలబడే ఆ స్త్రీలలో కొందరు, వారు మోకాళ్ళకు పైగా వస్త్రములు ధరిస్తూ, ప్రతి రూపమును బిగువుగా కత్తిరించు కొన్న బట్టల ద్వారా ప్రతి కదలికను ప్రదర్శిస్తూ, వారి వస్త్రముల గుండా లోపల ధరించే వస్త్రములను కనపర్చుచున్నారు. అది పొట్టి బట్టలు, అంజూరపు కచ్చడములవంటి పీలికలు ధరించినంత చెడ్డగాయున్నది, పెంతెకొస్తు వారైన మీరు గ్రుడ్డివారు, లవొదికయ బోధకులారా, దేవుడు ఎంతకాలము మిమ్మును సహిస్తాడు, నాకు తెలియదు. మీ గ్రుడ్డి నేత్రములకు దేవుడు కనికరము చూపును గాక. నీవు చూడగలుగునట్లు నీ కన్నులు తెరుచుటకు ఈ రాత్రి ఆయన నీ కన్నులకు కాటుకను కలిగియున్నాడు.

156 నేను ఈ ఉదయమున చెప్పినట్లుగా మనము పైకి చూచుచున్న యుగములో యున్నాము. దానికి పైగా ఏ సామర్థ్యము లేదు. బాహ్యముగా నీవు దానికి పైగా ఏమియూ ఎరుగలేవు. నీవు నీ ముక్కు నుండి నీవు వాసన చూడగలవు, నీ పెదవులనుండి నీవు మాట్లాడగలవు, నీ చేతుల నుండి నీవు స్పృశించి అందుకొగలవు. మరియు నీ పాదముల నుండి అవన్నియూ చేయగలవు, కానీ నీ కన్ను కంటే పైగా నీవు ముందుకు వెళ్ళలేవు.

157 మలాకీ 4 దృష్టిని కలిగియున్నది! "అస్తమయకాల మందున వెలుగు కలుగును." ఓ, వెలుగు లో నడవండి.

> మనము వెలుగులో నడుస్తాము ఒక చక్కని వెలుగు,
> కనికరపు మంచుచుక్కలు వెలుగువలె అక్కడకు వస్తాయి,
> రేయి పగలు నా చుట్టూ ప్రకాశిస్తాయి,
> యేసు వాక్యము లోకమునకు వెలుగు.

158 అవునండి, ఓ సోదరుడా, దాని గుండా దాటి రండి, అప్పుడు పరిశుద్ధాత్మలో ఒక పరిశుద్ధుని రుచితో నీవు బయటకు వస్తావు.

159 ఓ స్త్రీలారా, మీ అధునాతన వస్త్రధారణ దాటి రండి, మీరు వీధులలో పురుషుని ముందుకు వెళ్ళక ముందు, మీ అధునాతన ఆలోచనను దాటిరండి. యవ్వన స్త్రీలైన మీరు, వృద్ధ స్త్రీలైన మీరు, వీధులలోనికి బిగువైన వస్త్రములతో బయటకు వెళ్ళకముందు, నేను సజీవులకును మరియు మృతులకు మధ్య నిలబడినవాడనై నేను ఏమి చెప్పుచున్నానో, ముందుకు వెనుకకు బయటకు పాడుచుకొని వచ్చినట్లు యుండవద్దు. నేను క్లిష్టముగా లేను, నేను మీ సోదరుడను, నేను గ్రహిస్తాను, మీరు బయటకు వెళ్ళకముందు, నీ శరీరము ఒక పవిత్రమైన క్రమములో యున్నదని ఎరుగుము, లేక అది దేవుడు నీకిచ్చిన పవిత్ర

హోదాయై యున్నది. నీవు వీధిలోకి ప్రవేశించకముందు అలా వస్త్రధారణ చేసినట్లయితే, నీ మనస్సును ఆలోచించే స్త్రీ యొక్క వడపోత సాధనము గుండా దాటి రానిమ్ము. అది గుర్తించుకో, "ఒక స్త్రీని మోహపు చూపుతో చూసేవాడు అప్పుడే తన హృదయములో వ్యభిచారము చేసిన వాడగును." సహోదరీ, దానిని గుర్తుంచుకొనుము.

160 సోదరుడా, నీ తలను ఆమె వైపునకు త్రిప్పక ముందు, రెండవసారి త్వరగా చూడకమునుపు, నీ మనస్సును ఒక ఆలోచించే మనిషి వడపోత సాధనము గుండా దాటనిమ్ము. నీవు సరియైన దానిని చేస్తూ ఒక పరిశుద్ధుని రుచితో బయటకు వస్తావు, చూడండి.

161 గమనించండి, నీవు ఒక ఆలోచించే స్త్రీ యొక్క ఒక్క వడపోత సాధనము గుండా, నీ మనస్సును వెళ్ళనిచ్చినట్లైతే, నీవు ఒక పరిశుద్ధ స్త్రీ యొక్క వస్త్రములతో బయటకు వస్తావు. అది సత్యము. సోదరుడా, నీవు ఒక పరిశుద్ధ మైన మనిషి చూపుతో బయటకు వస్తావు. ఇప్పుడు అది ఒక్క విషయము.

నీవు చేసే ప్రతి కార్యము దేవుని వాక్యము యొక్క వడపోత గుండా రానిమ్ము. అది సరియో లేక కాదో చూడుము.

162 నీవు ఒక పరిశుద్ధమైన స్త్రీ యొక్క వస్త్రధారణతో, పొడవైన జుట్టుతో, చక్కని వస్త్రధారణతో బయటకు వస్తావు. ఒక నిర్మలమైన దీనమైన ఆత్మ, కోపగించుకొనుట, పోట్లాడుట, వ్యర్ధముగా గడుపుటకాదు. "ఒక నెమ్మదిగల దీనమైన ఆత్మ, దేవుని నుండి ఒక గొప్ప ధననిధి యైయున్నది." బైబిలు ఆ రీతిగా చెప్పింది.

ఇప్పుడు ఆ బయట ప్రాంతములలో యున్నవారిని నేను ఒకటి అడుగగోరు చున్నాను, కొన్ని నిమిషములలో మనము ముగించబోవుచున్నాము.

163 ఇప్పుడు ఈ రాత్రి మనమందరము, మన కోర్కెలను పరీక్షించుదాం, అప్పుడు ఏ రకమైన వడపోత సాధనము గుండా మనము చేదుకొనుచున్నామో చూద్దాము, మనలో ప్రతి ఒక్కరము దేశమంతటా, ఈ వైపు నుండి ఆవైపు వరకు మనము పరీక్షించుదాం. మీ జీవితములో నిజముగా ఏది అవసరమో, మీ కోర్కెలను పరీక్షించండి. నీవు దేని కొరకు పోరాడుచున్నావో పరీక్షించుకొనుము. నీవు ఇక్కడ దేని కొరకు యున్నావో పరీక్షించుకో. నీవు సంఘమునకు ఎందుకు వెళ్ళుచున్నావో పరీక్షించుకో. సంఘమునకు వెళ్ళుట మంచిదే, అది దేని కొరకు, ఊరకనే సంఘమునకు వెళ్ళుటకాదు; అది నిన్ను రక్షించదు. చూడండి? కొన్ని నిమిషములు పరీక్షించండి, చెప్పండి, "నా లక్ష్యము ఏమిటి...ఎలాగైనా, ఏ విధమైన వడపోత సాధనము గుండా నేను చేదుకొనుచున్నాను?"

దేవుని యొక్క వాక్యముతో నీవు సరితూగనట్లైతే, నీ యొక్క ఆత్మ దానిని చేయక పోయినట్లయితే, అప్పుడు అక్కడ ఏదో తప్పు యున్నది. ఏలయనగా అది నీ యొక్క రుచిని చూపుతుంది. అదే జీవము...ఎలాంటి జీవము నీలో యున్నది. అది పరిశుద్ధమైనదైతే, జాగ్రత్త గలదైతే, గౌరవనీయమైనదైతే, అది ఆ విధముగా బయటకు వస్తుంది. అది ఆలాగు కానట్లయితే, నీలో మరొక రుచిని కలిగిన వాడవై చేదు కొనుచున్నావు. అది ఖచ్చితముగా సత్యము.

నీ యొక్క రుచి దేవుని వాక్యము మరియు దేవుని యొక్క చిత్తమైతే, పిమ్మట నీలో ఏముందో, ఆ యొక్క రుచిని ఏది చేదుకొనుచున్నదో నీవెరుగుదువు. నీవు వాక్యములో భాగమని అది చూపించుచున్నది. నీలోనున్న ఆ వాక్యం, వాక్యం నుండి చేదుకొనుచున్నది.

164 ఇది దేనిని చేదుకొనుచున్నది? ఇది వాక్యము ద్వారా చేదుకొనుచున్నది, ఏలయనగా ఈ యుగములో క్రీస్తు శరీరము యొక్క భాగమైయున్నావు. ఆ వాక్యము నీలోయున్నట్లయితే, అది వాక్యము ద్వారా మాత్రమే చేదుకొంటోంది. ఏలయనగా ఆత్మ నీలోని వాక్యమును బ్రతికిస్తుంది, కేవలము వాక్యము మాత్రమే ఒంటిగా జీవించదు. ఆ

కారణమును బట్టియే "తండ్రి నాకు అను గ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు. నేను పైకెత్త బడిన యెడల మనుష్యులందరిని నా యొద్దకు ఆకర్షిస్తాను," చూడండి? చూడండి. "తండ్రి," లోకములో యున్న క్రీస్తు శరీరములోని భాగము, ముందుగా నిర్ణయించబడినదై హృదయములో ఉంచబడింది.

165 ఈ దినమున తిరిగి జన్మించిన ఒక నిజ క్రైస్తవుడైన మనిషి, అతడు చిన్న బాలునిగా యున్నప్పటి నుండి లేక చిన్న బాలికగా యున్నప్పటినుండి, అతనిలో అక్కడ ఏదో దేవుని కొరకు ఆకలిగొను చున్నదని ఎరుగును. నీవు సంఘములోకి చేరుటకు ప్రయత్నించి సమస్తము చేశావు. అది పనిచేయలేదు. అది ఏమైయున్నది? అది వాక్యమైయున్నది. నీవు వడపోత సాధనము కొరకు వెదుకుచున్నావు. ఒక దినమున అది నీ ముందు ప్రకాశించింది. యేసు క్రీస్తు, నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడని నీవు చూసియున్నావు, అది రుచిని తృప్తి పర్చింది, చూడండి.

ఏలయనగా నీలో యున్న జీవము, చేదుకొనుచున్నది. చూడు నీలోని జీవము చేదుకొనుచున్నది. ఇక్కడ నీవు ఏ కోర్కెను కలిగియున్నావో అది చెపుతుంది. నీవు లాగుకొనుచున్నావు, నీవు ఇది, అది, మరొక దాని గుండా లాగుకొనలేవు. నీవు సరియైన ఫిల్టర్ ను తప్పక కనుగొనాలి, 'ఏలయనగా నీవు ఒక ఆలోచించే మనిషివి, చూడండి?

166 నీవు ఒక ఆలోచించే వ్యక్తివైతే, నీవు ముందుగా నిర్ణయించబడ్డావు. లేక జగత్తు పునాదికి ముందే వడకట్ట బడ్డావు.

167 ఒక సంఘశాఖ సేవకుడు దానిని విన్నట్లయితే, అతడు ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ తీసుకొంటాడు. అతడు ఒక సంఘసేవకుడై యున్నట్లయితే, అప్పుడు అతడు నిశ్చయముగా నశించిపోయే, సంఘ శాఖ సంబంధమైన పెట్టెను క్రిందకు విసిరిపడేస్తాడు. 'ఏలయనగా అది ఒక మనిషి మాటయైయున్నది. వడకట్టబడిన దేవుని వాక్యమును అంగీకరించండి. అది ఎన్నడూ తప్పిపోదు. ఎన్నడూ గతించదు. మరియు అది పరిశుద్ధునికి సరిపోతుంది. యాకోబు వలె నీవు ఏదో ఒక గొప్ప సంఘమునకు కాపరి వైనా, రాష్ట్ర సంఘపర్యవేక్షకుడవైనా, లోకములో యున్న పేరు ప్రఖ్యాతులు, ప్రతి సంఘశాఖ అభిరుచులను, లోక మంతటిని త్యాగము చేయుము. అక్కడయున్న సమస్తమును నీవు త్యాగము చేస్తావు. లోకములో ఒక భాగముగా యుండు ఏశావు వలెకాదు. కానీ యాకోబు వలె జ్యేష్ఠత్వమును పొందుటకు నీకు కలిగిన సమస్తమును ఇచ్చివేస్తావు. అదే ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము. ఏలయనగా అది ఒక పరిశుద్ధుని రుచి నీకిస్తుంది, అది తృప్తి పరుస్తుంది. అది శుద్ధిచేస్తుంది. దేవుని పరిశుద్ధ మంచితనము యొక్క నిత్యమైన రుచితో అది నిన్ను శుద్ధి చేస్తోంది.

168 గుర్తుంచుకోండి, వాడి జ్ఞానమును మరియు తెలివిని లోనికి వెళ్ళనిచ్చుటకు సాతానుడు హవ్వయొక్క మనసును, మొదటి రంధ్రముగుండా గుద్దియున్నాడు.

169 ఇప్పుడు, దీనిని ఆలోచించండి. నేను ముగించుచున్నాను, సాతానుడు మొదటి రంధ్రమును చేసియున్నాడు. 'ఏలయనగా ఆమె వాక్యమును మాత్రమే చేదుకొనగలదు. 'ఏలయనగా ఆమె అన్నది, "ఈ వడపోత గుండా నీవు పీల్చినంతవరకు నీవు ఎన్నడూ చనిపోవు. కాని నీవు ఈ బయట దానిని పీల్చినట్లయితే నీవు చనిపోతావు. చూడండి." చూడండి?

170 సాతానుడు అన్నాడు; "ఇక్కడ నీకు ఏమి తెలియదు, అయితే కొంచెము రుచిని ఇక్కడ తీసుకో. అప్పుడు నీవు తెలుసుకొంటావు, మీరు దేవుని వలే యుంటారు, చూడండి, ఆయనకు తప్పు ఒప్పు తెలుసు, మీకు తెలవదు, దీని రుచిని మీరు కొంచెము చూసినట్లయితే." ఆమె దానిలోనికి చిన్న రంధ్రమును చేయనిచ్చింది. కేవలము ఒక చిన్న రంధ్రము.

171 ఇప్పుడు నేను ఎందుకు చెప్పుచున్నానో చూడండి...నీవంటావు “ఆ వరములు మరియు తదితరమైనవి ఎలా పొందుకోవాలో నీవు ఎందుకు స్త్రీలకు బోధించవు?”

172 నేన్నాను, “వారు కనీసము తమ అ ఆ లు నేర్చు కొననప్పుడు, నీవు ఎలా వారికి లెక్కలు నేర్పగలవు?”

ఒక చిన్న రంధ్రము దానితోనే తీసుకొనెను. ఆయన లోకపు జ్ఞానమును తీసుకొనెను మరియు అది జరిగినప్పుడు, అది సమస్త కుటుంబానికి, జ్ఞానము యొక్క రుచిని ఆశించింది.

173 ఇప్పుడు వడపోసే ఫిల్టర్ వైపు చూడండి, నిశ్చయముగా, అది ఆమె యొక్క రుచిని వ్యక్తపర్చింది. ఆమె యొక్క రుచి లోకము కొరకైయున్నది. ఈ రోజున యున్నది అదియే. వారు ఈ లోకాన్ని మరియు లోకములో యున్నవాటిని ప్రేమిస్తారు. పైకి భక్తిగల వారివలె, కానీ దేవుని యొక్క శక్తిని నిరాకరిస్తారు, చూడండి, సాతాను వారిని భాషలతో మాట్లాడనిస్తుంది, వాడు కేకలు వేయనిస్తాడు, వాడు దైవిక స్వస్థత కూటములను వారిని జరుపనిస్తాడు, వాడు ఈ కార్యములన్నిటిని వారితో చేయనిస్తాడు.

174 ఆయనన్నాడు, “ఆ దినమున అనేకులు నన్ను చూసి ‘ప్రభువా, నేను నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా, నేను *ఈ* కార్యములు, అనేక కార్యములు చేయలేదా?’” అయన అంటాడు, “మీరు ఎవరో నాకు తెలియదు. అక్రమము చేయు వారలారా.” వాక్యము నీ ముందు ఉంచబడినపుడు, నీవు ఇంకనూ లోక సంబంధమైన ఫిల్టర్ ను పీల్చియున్నావు. చూడు, అది నీ హృదయములో యున్న రుచిని చూపుతుంది.

175 పావురములు కళేబరమును తినవు. అవి దానిని తినలేవు, వాటికి ఏ విధమైన చేదులేదు, ఒక కాకి పావురము వలె గింజలను తినగలదు, మరియు కాకివలె కళేబరమును తింటుంది. చూడండి, కారణము వాడు ఒక వేషధారి. అయితే ఒక పావురము, ఏ ఇతర పక్షివలే నిర్మించబడలేదు, మరియు ఆ కారణము చేతనే పరలోకము నుండి దిగివచ్చుచున్నట్లుగా దేవుడు తన్నుతాను ప్రాతినిధ్యము వహించుకొన్నాడు. చూడండి? అది చచ్చిన కళేబరము యొక్క దుర్వాసనను తట్టుకొనలేదు. అది ఒక రాబందు కాదు; కారణము, దానికి చేదులేదు. అది దానిని అరిగించుకొనలేదు. దానిని తిన్నట్లయితే, అది దానిని చంపివేస్తుంది.

పావురము ఎన్నడూ స్నానము చేయనవసరములేదు. పావురము శరీరము ఒక నూనెను బయటకు వదులుతుంది, అది దానిని శుభ్రముగా ఉంచుతుంది. అది పావురములో ఒక జీవమైయున్నది; అది లోపల ఒక నూనెను ఉత్పత్తి చేస్తుంది. అది దానిరెక్కలను శుభ్రముగా ఉంచుతుంది. అలాగుననే ఒక క్రైస్తవుడున్నాడు, వారిలోనే అక్కడ ఒక జీవమున్నది, అది వారిని శుభ్రముగా ఉంచుతుంది. అది వడకట్టబడింది.

176 ఓ, గమనించండి! ఇప్పుడు ఫిల్టర్ వైపు చూడండి...నిశ్చయముగా ఈ రోజున వారు ఏమి చేయుచున్నారో నీవు దాని రుచిని చూడగలవు.

177 ఈ అధునాతన సంఘం వైపు చూడండి. వారి ఫిల్టర్, వారి వైపు చూడండి. వారు దేనిని ప్రేమిస్తారో నీవు చూడగలవు. వారు దేనిని కలిగియున్నారో చూడండి. ప్రేమ, వారు దేనిని ప్రేమిస్తారు? శ్రీమతి లవొదికయ, అది దేవుని యొక్క తీర్పు దిశగా వెళుతుంది. అది సత్యము. ప్రేమ, సంఘము యొక్క ప్రేమ, ఈ రోజున లవొదికయ ప్రేమ, ఒక గొప్ప సంస్థ కొరకు, ఒక గొప్ప ఏర్పాటు కొరకు, పేరు ప్రఖ్యాతుల కొరకు, చక్కగా వస్త్రధారణ చేసిన ప్రజల కొరకు, ఉన్నతమైన నాగరికత కలవారి కొరకు, నిండైన జ్ఞానము గలవారు, క్రీస్తు యొక్క సంఘము యొక్క మోసము క్రింద, అది సంపూర్ణమైన దయ్యమైయున్నది. “క్రీస్తు విరోధిగా” అక్కడ ఒకే ఒక మాట తప్పక యుండవలసియున్నది. కారణము క్రీస్తు

నేర్పిన సమస్తమునకు వారు చేతలలో వ్యతిరేకముగాయున్నారు; నిజము, కాబట్టి అది తగినంతగా వారిని పిలువగలదు.

178 ఇప్పుడు మీరు ఈ రాత్రి ఆలోచించే ప్రజలైయున్నట్లయితే, ఈ వర్తమానము బయటకు వెళ్ళుచున్న దేశములో సంఘశాఖ రుచి కాకుండా, మీ రుచి బైబిలు రుచియై యున్నట్లయితే, కారణము బైబిలు ద్వారానే నీకు తీర్పు తీర్చబడుతుంది. ఆ వాక్యము ద్వారా మీ ఆత్మను వడకట్టమని నేను మిమ్మును అడుగుచున్నాను. దానిలో ఒక మాటను నిరాకరించుట, ఒక్క మాటను కూడా నీ ఆత్మను దాటనియవద్దు. నీవు త్రోసివేయ బడతావు, "మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాటవలన జీవించును."

179 అది ముందుగా నిర్ణయించబడినదై నీలోనికి తేబడుతుంది. ప్రభువు నీ మీద ఊదినపుడు, ఆయన ఆత్మ వాక్యమును, యధార్థంగా బ్రతికిస్తుంది, మరియు యేసు క్రీస్తు, నిన్న, నేడు, నిరంతరమూ ఏక రీతిగా యున్నాడని నీవు చూస్తావు. ఓ, మై!

180 లోకము యొక్క సంఘశాఖను, మత సంబంధమైన పెట్టెను విడిచిపెట్టుము. అడవులలో ఆ సిగరెట్టు పెట్టెయున్నట్లుగానే విడిచిపెట్టుము. దానిని క్రుళ్ళిపోయి ముఠిగిపోనిమ్ము. అది తప్పు ఫిల్టర్ యై యున్నది. క్రీస్తేపై యున్న వాక్యమును తీసుకొనుము. అది అందుకొంటుంది, అది ఇస్తుంది, దానిని తీసుకొనే ప్రతి ఒక్కరికి అది నిత్య జీవపు రుచిని, నిత్యజీవమును, భద్రపర్చుతుంది.

181 వాక్యము, నీవు ముందుగా నిర్ణయించబడినట్లయితే, నీవు దానిని చూస్తావు. దానిని నీ నుండి దాచే మార్గమేలేదు. నీవు అక్కడ చూసి అంటావు, "ఎందుకు, అది నాముఖము ముందు ఎంతో తేటగాయుంది! నేను దాని వైపు చూస్తాను: అది అక్కడే యున్నది. నేను తిన్నగా దాని వైపు చూస్తున్నాను. నేను దానిని చూస్తాను. అది ఇక్కడ యున్నది, వాక్యము; ప్రతిమాట, వాక్యము వెంబడి వాక్యము, వాక్యము బయటకు జీవించుచున్నది" అప్పుడు నీవు నిత్యజీవపు రుచిని కోరుతావు.

నీవు దాని ద్వారా పీల్చినప్పుడు, దాని ద్వారా, దేవుని యొక్క ఫిల్టర్ ద్వారా ఏమి రాగలదు? ఆత్మ తప్ప ఏదియూరాదు; లోకము రాదు, ఏ మాత్రమూ రాదు; ఏ మాత్రమూ అవిశ్వాసము రాదు, అది దేవుని యొక్క ఫిల్టర్ యైయున్నది, నీవు దాని ద్వారా పీల్చినపుడు పరిశుద్ధాత్మ తప్ప దాని గుండా ఏమియూ రాదు.

182 ఇప్పుడు నీవు పరిశుద్ధాత్మ యొక్క ఋజువును కల్గియున్నావు, చూడండి, ఒక పరిశుద్ధ మనిషి లేక ఒక పరిశుద్ధ స్త్రీ యొక్క రుచి. వారు జీవించగోరుదురు. వారు నిత్యజీవమును కలిగియున్నారు. వాక్యము వారికి బ్రతికించబడి యున్నందున వారు జీవిస్తారు; ఒక ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ మరియు ఒక పరిశుద్ధ మనిషి రుచి.

183 మోసము క్రింద, సిగరెట్ కంపెనీలవలె, లోకమును తీసుకొనవద్దు, కాని నిజముగా ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్ తీసుకోండి. నీవు పీల్చే దానిని, నీవు తినే దానిని, నీ సమస్తమును వడకట్టుము; దానిని దేవుని యొక్క వాక్యము ద్వారా వడకట్టుము, అప్పుడు నీవు ఒక పరిశుద్ధుని రుచిని కలిగియుంటావు. ఏలయనగా అది దానిని ఉత్పత్తి చేస్తుంది, కారణము ఆయనే నిన్న, నేడు, నిరంతరము ఒకే రీతిగా యున్నాడు.

184 నాకు తెలుసు, మనము అదియైయున్నామో లేక కాదో-‐-మనము అదియైయున్నామని నేను నమ్ముతాను. అయితే, మనము అది కాని యెడల, ఎక్కడో ప్రపంచములో క్రీస్తు యొక్క శరీరములో భాగమైన వారు ఎవరో అక్కడున్నారు; అది వాక్యము ద్వారా మాత్రమే జీవిస్తుంది, మనము ఇప్పుడు జీవించుచున్న యుగమునకు దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలన అది జీవిస్తుంది.

185 సంఘశాఖ ఎక్కడ యున్నదో నేను చూడగలను...ఆ మాటలు ఎంతో తేటగా బైబిలులో యున్నాయి. అది సంభవిస్తుందని అది చెప్పింది, రానైయున్న సంగతులు, తిన్నగా దానిలో ఇప్పుడే మనము జీవించుచున్నాము. ఇది కాక అది మరేదైనిదిగా యుంటుందా, నేను చూడలేను.

186 సంఘమా, ఒక దినమున నేను తీర్పు లో మీతో నిలబడవలసియున్నదని నేను గ్రహిస్తాను. పేరు ప్రతిష్టల కొరకు, ఏదైనా ఎన్నడైనా తప్పు చెప్పుట నాకు దూరమగునుగాక. నాకు అది అవసరము లేదు. నాకు కోర్కె యున్నట్లయితే నేను కోరేది, నా మానవ కోర్కె ఏమనగా, నా తుపాకీని తీసుకొని, అడవులలోనికి వెళ్లి, నా కొరకు ఒక గదిని నిర్మించుకొని, నా మిగిలిన జీవితమంతా వలపన్ని వేటాడుటయే. నేను వృద్ధుడనగుచున్నాను, అలసిపోయాను, చింతాక్రాంతుడనయ్యాను, బ్రద్ధలైపోయాను, నేను వదలలేను, నాలో ఏదో నన్ను రుబ్బివేయుచున్నది. సత్యము చెప్పకపోయినట్లయితే, సంపూర్ణ సత్యము చెప్పకపోయినట్లయితే, నాకు శ్రమ, చివరి శ్వాస నా దేహమును విడిచి పెట్టు వరకు, నేను ఇక్కడ నిలబడక పోయినట్లయితే నాకు శ్రమ. ఎవరు ఏది చెప్పినప్పటికీ లెక్క లేకుండా నేను తప్పక నిలబడాలి. దేవుని ముందు నేను బాధ్యుడనైయున్నాను.

187 మనము బోధించుచున్న సంగతులు నిజముగా సత్యమైయున్నవని నాకు తెలియును. నేను దానిని బోధించుచున్నందు వలనకాదు. కాదు, నా సోదరుడా, లేదండి. దేవుడు నా హృదయమును ఎరుగును, నేను సమాజములో బయట కూర్చొని అభిషేకించబడిన వారు బోధించుటను ఎలా, వినగోరుచున్నానో. అది నా మీద ఎంత తేలికగా యుంటుందో, నిశ్చయముగా, కారణము వేదిక మీద యున్న మనిషి వలె, నేనును నిత్య జీవమును కలిగియున్నాను. అతడు యున్నట్లుగానే నేనును దానిలో భాగమైయున్నాను. నేనును అదే పరలోకము వెళతాను, అవే ఆధిక్యతలను కలిగియుంటాను. ఈ దెబ్బలు, ఈ నలుగగొట్టుట, ఇలా ముందుకు సాగుటకంటే, బయట అక్కడ కూర్చొని యుండుట నాకు ఎంత సులువుగా యుంటుందో. పైకి వచ్చుచున్నవాటితో పోరాడుచూ, రాత్రంతయూ నిద్రలేకుండా, రెండుగంటలు, లేక గంటన్నర నిద్రపోవుటకంటే, దానిని చేయుటనాకు ఎంత సులువుగా యుంటుందో. మరుసటి రోజున నా తుపాకీ ని తీసుకొని నా చేపల గాలము ముల్లును తీసుకొని చేపలు పట్టుటకు గాని వేటాడుటకు గాని వెళ్ళుట, నాకు ఎంత సులువుగా వుంటుందో! అది ఎంత సులువుగా యుంటుందో! సోదరుడా, అది నా వంతు పడింది. నా విధి నిర్వహణ కొయ్యకు నేను ఎన్నడూ దారముగా యుండక, నమ్మకముగాను మరియు యధార్థము గాను నిలబడినవాడనై మీకు అలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును ఉత్పత్తి చేసి, మీకు ఒక పరిశుద్ధుని రుచిని ఇచ్చుదును గాక.

188 ఆలోచించే మనిషి యొక్క ఫిల్టర్, జలములై యున్నవి, వేరుచేయు జలములు, అది పాపమునుండి శుద్ధి చేయుటయైయున్నది, అదే దేవుని యొక్క వాక్యము. ఆలోచించే మనిషి, అతడు దేవుని ముందు నిలబడాలని, బైబిలులోని ప్రతిమాటకు అతడు జవాబు ఇవ్వవలసి యున్నదని ఎరుగును, అది నీ హృదయములో యున్న రుచిని తృప్తిపర్చుతుంది. మనము తలలు వంచుచుండగా దానిని స్వీకరించుటకు దేవుడు సహాయము చేయును గాక.

189 ప్రియమైన దేవా, మరొకగంట లేక రెండుగంటల గడిచాయి. గడియారము చుట్టూ తిరిగింది. వర్తమానము చరిత్రలోనికి వెళుతుంది, మరియు అది గ్రంథములో నమోదు చేయబడింది. దీని కొరకు మేము జవాబు చెప్పాలి, మా ప్రతికదలికకు, మేము చెప్పే ప్రతి మాటకు, మా మనసు గుండా వెళ్ళిన ప్రతి తలంపుకు, రికార్డు ఇంకనూ తిరుగుచున్నది. జీవితము ముగించబడే వరకు అది ఆడుతూనే యుంటుంది, తరువాత తీర్పునొద్ద మేము జవాబు చెప్పవలసియున్నది.

190 ఓ దేవా, భూమ్యాకాశముల గొప్ప సృష్టికర్త, మేము నిన్నే నమ్ముచున్నాము. ఈ దినము యొక్క ప్రజలకొరకు నేను ప్రార్థన చేస్తాను. ప్రభువైన యేసు, నీ వడపోత సాధనమును పట్టు కొనియుండుమని వారితో పాటు నేను నా కొరకు ప్రార్థిస్తాను. ప్రభువా, నేను ఏదైనను దైవదూషణగా చెప్పినట్లయితే- - -నాకు హృదయములో అది తెలియదు, అలాంటి పనికి నీ వాక్యము తీసుకొనుట, తప్పుయైయున్నట్లతే దానిని బట్టి నన్ను క్షమించుము.

191 కానీ ప్రభువా, నీవు అక్కడ అడవులలో మాట్లాడినపుడు, నేను తలంచాను, ఉదయము ఆ సమయమును నీవెరుగుదువు, దానిని నేను నా మనస్సులో నుండి తీసివేయలేకపోయాను. నీ యొద్ద నుండి వచ్చుచుండగా నేను దానిని అంగీకరించాను. కాబట్టి తండ్రియైనదేవా, నేను దానిని ఇది వరకే మాట్లాడియున్నాను, దేవా, నేను తలంచిన విధముగా నేను దానిని యుండ నిమ్మని నేను ప్రార్థించుచున్నాను. అదే ఆలోచించే మనిషి, అతనికి ఏ మాత్రమైనా ఆలోచనుంటే, అతడు దేవుని సన్నిధిలో నిలబడవలసియున్నదని ఎరుగును, మరియు తన ఆత్మలోనికి కాలుష్యమైన దానిని లేక వాక్యమునకు విరుద్ధమైన దేనిని తీసుకొనడు.

192 తండ్రీ, ఈ దినమున యున్న సంస్థలతో నేను దానిని పోల్చానని మేము గ్రహిస్తాము, భిన్నముగా యుండుటకు కాదు, ప్రభువా, ఒక దినమున నా హృదయమునుండి నీవు నాకు తీర్పు తీర్చుతావు, దేవా, అది భిన్నముగాయుండుటకు కాదని, నీవు దానిని చూస్తావని నేను ప్రార్థిస్తాను. అయితే అది యదార్థముగా నమ్మకముగా యుండుటకొరకే, కారణమ నేను నీ రక్తముచే కొనబడినవారిని నా చేతిలో పట్టుకొని యున్నానని గ్రహిస్తూ, తీరము నుండి తీరము వరకు తిరుగుచున్నాను, అనేకమంది సమాచారమును నమ్మియున్నాను.

193 పరలోకపు దేవా, అక్కడ ఒక్కరునూ నశించకుందురు గాక. పాపము నుండి ఆ వడపోత సాధనమును పట్టుకొనిన వాడనై, వేరుచేయు జలములు, యేసు క్రీస్తు రక్తము, శరీరధారి యైన వాక్యము, వారిలో ప్రతిఒక్కరిని నీ వారని చెప్పుచున్నాను. ప్రభువా దానిని దయచేయుము. ప్రతి వాగ్దానము గుండా మా ఆత్మలలోనికి పరిశుద్ధాత్ముడు క్రుమ్మరించబడును గాక. సాయంకాలపు వెలుగును చూస్తూ, కాలము యొక్క నేత్రములలో మేము యేసు క్రీస్తు యొక్క వధువుకు సజీవమైన ప్రతినిధులుగా యుందుము గాక, కారణము యేసు క్రీస్తు నామములో దానిని మేము నీకు హాజరుపర్చుచున్నాము, ఆమేన్.

194 మీరు ఆయనను ప్రేమిస్తారా? [సంఘము, "ఆమేన్" చెప్పింది——ఎడి] మీరు దానిని నమ్ముతారా. ["అమేన్"] ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము" అని చెప్పుచూ, నేను ఏదైనా తప్పక చెప్పినట్లయితే, నేను ఇంకా ఎక్కువ చెప్పలేను, నాకు విద్యలేదు, నాకు ఏది వస్తుందో దానినే నేను చెప్పాలి. అది అక్కడ పడియుండగా "ఎలాంటి వేషధారణ" అని నేననుకొన్నాను.

ఏదో నాతో చెప్పింది "సంఘమువలె."

195 ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము, ఓ, మై! అక్కడ దానికి ఇంకెంతో యున్నది. ఒక ఆలోచించే మనిషి దానిని ఏమాత్రము వాడడు, చూడండి, నిశ్చయముగా వాడడు. అది పొగత్రాగే మనిషి యొక్క రుచిని కోరుతుంది. అది నిజమే, ఏలయనగా అతడు తన రుచిని తృప్తి పర్చుకొనుటకు తప్పక దానిని కలిగియుండవలసి యున్నది, కానీ ఒక నిజమైన ఆలోచించే మనిషి, దేవుని వాక్యము ద్వారా అతని రుచి వడకట్టబడుతుందని, అతని ఆత్మ తీర్పులోనికి వెళ్ళు చున్నదని అతడు ఎరుగును. "తండ్రి, నాకు అనుగ్రహించిన వారందరూ నా యొద్దకు వత్తురు" మరియు అతడు దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలన జీవిస్తాడు, అదే వేరుచేయు జలములు. అది పాపమునుండి మనలను వేరు చేస్తోంది, ఏలయనగా అది పాపము విషయమునకు

వచ్చినపుడు, దానిని అనుమానించుట పాపమని మనము ఎరుగుతాము, కాబట్టి మనము దానిని కేవలము నమ్మి ముందుకు సాగిపోతాము. అది పాపమునుండి వేరగుట. మీరు ఆయనను ప్రేమిస్తారా? [సంఘము "ఆమేన్," చెప్పింది—ఎడి]

నేను ఆయనను ప్రేమిస్తాను, నేను ప్రేమిస్తాను...

ఇప్పుడు మన చేతులను ఆయనకు ఎత్తుదాము.

ఏలయనగా మొదట ఆయన నన్ను ప్రేమించాడు,
కల్వరి మ్రాను మీద
నా రక్షణను కొన్నాడు.

196 ఆయన ఎందుకు చెప్పాడు? "మీరు ఒకరి పట్ల ఒకరు ప్రేమను కలిగియుండుటను బట్టి మనుషులందరూ మీరు నా శిష్యులని తెలుసుకొంటారు." ఇప్పుడు మరలా మనము దానిని పాడుచుండగా, "నేనునూ నిన్ను ప్రేమించుచున్నాను," అని మరొకరితో కరచాలనము చేద్దాము.

నేను ఆయనను ప్రేమిస్తాను, నేను...(ఇది మీరు తెలుసుకొనుటకు...)
...ఆయన మొదట నన్ను ప్రేమించాడు
కల్వరి మ్రాను మీద
నా రక్షణను కొన్నాడు.

197 ఇప్పుడు మీరు ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును ఇష్టపడుచున్నారా? [సంఘము "ఆమేన్," చెప్పింది—ఎడి] రేపటి దినమున మీరు లోకముతో మీ చేతులను రుద్దుచుండగా సోదరుడా, సోదరీ, నీవు ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనమును కలిగియున్నావు. ఆ మనిషి నిన్ను ఒక పరిశుద్ధ రోలరు అని పిలిచినపుడు, నీవు ఆలోచించే మనిషి వడపోత సాధనాన్ని వాడతావా, చూడండి, చెడుకు మంచిని చేయండి మిమ్మును ద్వేషముగా నిందించే వారి కొరకు ప్రార్థన చేయండి, అప్పుడు మీరు ఆలోచించే మనిషి వడపోత సాధనము గుండా శ్వాస పీల్చున్నారు.

198 ఏలయనగా మిమ్ములను ప్రేమించు వారినే మీరు ప్రేమించిన యెడల, ప్రభువులో ప్రియమైన వారితోనే మీరు కరచాలనము చేసిన యెడల, అది మంచిదే కానీ, మనలను ప్రేమించని వారిని కూడా మనము ప్రేమించాలి. అదే ఆలోచించే మనిషి వడపోత సాధనము, అది నీలో యున్న క్రీస్తు యొక్క ఆత్మయై యున్నది. నిన్ను ప్రేమించేవారిని ప్రేమించడం, అప్పుడు నీవు ఇంకనూ ఆలోచించే మనిషి వడపోతను కలిగిలేవు. అది ఒక పరిశుద్ధుని రుచిని తృప్తి పర్చుతుంది. ఏది సంభవించినప్పటికి లెక్కకాదు. నీ హృదయాంతరంగము నుండి నీవు ప్రతిఒక్కరిని ప్రేమించుచున్నావని నీవు ఎరుగుదువు. ఆయన ఆశ్చర్యకరుడు కాడా?

...మొదట నన్ను ప్రేమించాడు
కల్వరి మ్రాను మీద
నా రక్షణను కొన్నాడు.

మనము వెలుగులో నడుస్తాము, అది ఒక చక్కని వెలుగు,
అది కృప యొక్క మంచుచుక్కలు తేటగా పడు స్థలమునుండి వస్తుంది;
దివా రాత్రులు మన చుట్టూ ప్రకాశిస్తుంది,
యేసు లోకమునకు వెలుగై యున్నాడు.

మనము వెలుగులో నడుస్తాము, అది ఎలాంటి ఒక చక్కని
వెలుగు;
అది వడ కట్టబడిన కృప యొక్క మంచుచుక్కలు పడు స్థలము
నుండి వస్తుంది;
ఓ, దేవా రాత్రులు అది మన చుట్టూ ప్రకాశిస్తుంది,
యేసు లోక మునకు వెలుగై యున్నాడు.

వెలుగు యొక్క పరిశుద్ధులైన మీరందరు, రండి,
యేసు, లోకమునకు వెలుగైయున్నాడు;
అప్పుడు పరలోకపు గంటలు మ్రోగును,
యేసు, లోకము యొక్క వెలుగైయున్నాడు

ఓ, మనము వెలుగులో నడుస్తాము, అది ఎలాంటి ఒక చక్కని
వెలుగు;
అది వడ కట్టబడిన కృప యొక్క మంచుచుక్కలు పడు స్థలము
నుండి వస్తుంది;
ఓ, దేవా రాత్రులు అది మన చుట్టూ ప్రకాశిస్తుంది,
యేసు లోక మునకు వెలుగై యున్నాడు.

మీరు దానిని ప్రేమించుచున్నారా? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది—ఎడి]

ఓ, మనము వెలుగులో నడుస్తాము, అది ఎలాంటి ఒక చక్కని
వెలుగు;
అది వడ కట్టబడిన కృప యొక్క మంచుచుక్కలు పడు స్థలము
నుండి వస్తుంది;
ఓ, దేవా రాత్రులు అది మన చుట్టూ ప్రకాశిస్తుంది,
ఇది యేసు, లోకమునకు వెలుగై యున్నాడు.

నేను దానిని ప్రేమించెదను!

నా విశ్వాసము నీ వైపు చూచుచున్నది,
ఓ కల్వరి గొర్రెపిల్ల,
ఓ దైవిక రక్షకుడా;
ఇప్పుడు నేను ప్రార్థించుచుండగా వినుము,
నా యొక్క పాపమంతా తీసివేయుము...(మీ వాక్యం ద్వారా,
నన్ను వడకట్టండి, ప్రభువా.)
ఓ నన్ను ఈ దినము నుండి
సంపూర్ణముగా నీ వాడిగా యుండనిమ్ము!

కేవలము దీనిని గూర్చి ఆలోచించండి, వాక్యం ద్వారా వడకట్టబడిన వానిగా నీ యొక్క సొత్తుగా!

జీవితము యొక్క కష్టాలను నేను త్రొక్కుచుండగా
నా చుట్టూ విచారము విస్తరింపక,
నీవు నాకు మార్గదర్శిగా యుండు;
చీకటి వెలుగుగా ఆహ్వానించబడుతుంది,
దుఃఖపు కన్నీళ్ళను తుడిచివేస్తుంది,
నీ ప్రక్క నుండి,
నన్ను ఎన్నడూ తప్పిపోనియ్యవద్దు.

[బ్రాన్హాం సోదరుడు, నా విశ్వాసము నీ వైపు చూస్తుందని ఆలపించుచున్నాడు—ఎడి]

...సొమ్మ సిల్లిన నా ఆత్మను,
నా పట్టుదల ప్రేరేపించబడుతుంది;
ఓ చీకటి వెలుగుగా ఆహ్వానించబడుతుంది,
దుఃఖపు కన్నీళ్ళను తుడిచివేస్తుంది,
ఓ నన్ను ఈ దినము నుండి
సంపూర్ణముగా నీ వాడిగా యుండనిమ్ము!

199 ప్రియమైన దేవా, నీకు పాడాలని మేము ఇష్టపడుతున్నాము, కారణము అక్కడ మా భావములను, మా ఉద్రేకమును నీకు వ్యక్త పర్చుతాము, సంఘమంతయూ, జీవపు వాక్యమును నీవు మా మీద ఊదుచుండగా, ప్రభువా, మేము నీకు ఎంతో కృతజ్ఞులము. మరియు ఆ పాట, మమ్మును స్వీకరించండి. ప్రభువా నీవు స్వీకరిస్తావా? అదే మా ఆశ, అదేమనగా దేవుని యొక్క వాక్యము ద్వారా వడపోయబడుచు, ప్రతి రోజు వెలుగు లో, సువార్త వెలుగులో నడుచుటయే.

ప్రతి రోజు మా మార్గమును ప్రేమతో నింపుము,
పరలోకపు పావురముతో మనము నడుద్దాము;
పాటతో, చిరునవ్వుతో, ఎల్లప్పుడు వెళదాము,
ప్రతి రోజు మా మార్గమును ప్రేమతో నింపుము.

200 ప్రభువా, దానిని దయచేయుము. ఇప్పుడు మా అందరిని ఏకముగా దీవించుము. నీ కృప కనికరము మాతో యుండును గాక, రోగులను, వ్యాధులతో పీడించబడుచున్నవారిని, దేశమంతటా స్వస్థపర్చుము.

201 ఈ రాత్రి సోదరుడు కాగిన్స్ ను బట్టి నీకు వందనములు. ఆరోగ్యముతో ఆయన హాస్పిటల్ వదిలి ఇంటికి వెళ్ళునట్లు చేసావు. మా సొంత బలము కొరకు, మేము హెచ్చించబడుట కొరకు నీవు చేసిన ఈ కార్యములన్నిటికి నీకు వందనములు.

202 ప్రభువా, ఈ రాత్రి పైకి కోసివేయబడిన ఈ చిన్న వర్తమానమును బట్టి నీకు వందనములు. నేను దానిని సరిగ్గా చేయలేదు. కానీ అది దేని కొరకు ఉద్దేశించబడినదో, దేవుని వాక్యపు రొట్టె ద్వారా మాత్రమే మేము జీవిస్తామనే గ్రహింపును మేము కలిగియుందుము గాక. ఇది ఒక వేరు చేయబడిన సమాజమైయున్నది. ఇది ఎవరికిని కాదు, ఎర్రని పెయ్య యొక్క వేరుచేయు జలములు, ఇశ్రాయేలుకు మాత్రమేయై యున్నట్లుగా, అది నీ చేత ఎన్ను కొనబడిన వారికి మాత్రమేయైయున్నది, కాబట్టి తండ్రి రొట్టె గొర్రెలకు మాత్రమేనని మేము ఎరుగుదుము.

యేసు అన్నాడు, "పిల్లల రొట్టె తీసుకొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాదన్నాడు, ప్రభువా, అవును."

ఆ స్త్రీ, "అది సత్యము, ప్రభువా, అవును, తిరిగి అన్నది, కాని నేను ముక్కలను తీసుకొనుటకు ఇష్టపడుచున్నాము."

ప్రభువా, ఈ రాత్రి, మేము ఆ విధముగానే భావించుచున్నాము. నీవు మాకు ఇచ్చేది అంతయూ మాకు కావాలి, ఏలయనగా నీ కొరకు, తండ్రీ, ఎక్కువగా ఆకలితో మరియు దాహముతో యున్నాము.

203 మా ఆకలి తీర్చబడునట్లు మరియు మా కోర్కెలు ఎరుగబడునట్లు దయచేయుము. ఏలయనగా, మేము నీతిమంతుని యొక్క కోర్కెను, కలిగియుండాలని మేము కోరుచున్నాము, ఆ నీతిమంతుడైన మనిషె యేసుయైయున్నాడు. మరియు ఆయన తండ్రి

చిత్తమును చేయుటయే. అది వాక్యమైయున్నది. తండ్రీ, దానిని మాకు దయచేయుము. ఆయన నామములో మేము దానిని అడుగుచున్నాము. ఆమేన్.

మనము శెలవుపుచ్చు కొనుపాటను పాడుచుండగా, ఇప్పుడు మనమంతా, యేసు నామమును నీతో తీసుకొని వెళ్ళుము, నిలబడదాము.

204 ఈ రాత్రి వర్తమానము ఎక్కడకు వెళ్లియున్నదో, ఆ స్థలములన్నిటి గుండా ప్రభువా మీతో యుండును గాక, ప్రార్థన ద్వారా మనము శెలవు తీసుకొంచుండగా నేను దానిని తెచ్చియున్నట్టుగా మీరు ఆనందించారని, మీలో ప్రతి ఒక్కరూ, బయట, దేవుడు దానిని మీ హృదయములో యుంచి, దానికి సరియైన, అనువాదము ఇస్తాడని నేను నమ్ముతాను.

205 శ్రోతలతో చేతిరుమాళ్ళను ఉంచియున్న మీరు, నేను వాటి మీద చేతులుంచాను, దేవుడు మీలో ప్రతి ఒక్కరిని స్వస్థపర్చును గాక. వ్యాధిగ్రస్తుడు మన మధ్య యుండడు, దేవుడు మన ప్రార్థనలకు ఎలా జవాబిస్తాడో చూడండి.

206 మనము ఏకముగా కుడుకొన్నప్పుడు, "నాపేరు పెట్టబడిన నా ప్రజలు ఏకముగా కూడి ప్రార్థన చేసినట్లైతే, నేను అప్పుడు ఆకాశము నుండి వారి ప్రార్థన వింటాను." ఏకముగా కూడి ప్రార్థన చేసినట్లైతే. దానిని ఆయన చేస్తానని వాగ్దానము చేసాడు.

207 కాబట్టి మనము వేరుచేయబడలేదు, మనము ఒకే వ్యక్తియై యున్నాము. క్రీస్తు యేసులో మనమంతా ఒక్కటి, ప్రతి ఒక్కరూ, ఒకరికొకరు ప్రార్థన చేయుచున్నారు; నేను మీ కొరకు ప్రార్థన చేయుచుండగా . మీరు నా కొరకు ప్రార్థన చేయండి, మరలా మిమ్మును చూచువరకు. దేవుడు మిమ్మును దీవించును గాక.

208 మీరు ఇక్కడ దగ్గరగా జీవిస్తున్నట్లైతే...మీరు ఎడతెగకుండా ఆలయమునకు వచ్చి. మంచి కాపరియైన సోదరుడు నెవిల్ ను దర్శిస్తారని నేను నమ్ముతాను, ఆయన మీకు మేలు చేస్తాడు. సోదరుడు మాన్ మరియు చక్కని ప్రజలు, ఇక్కడ ఆలయములో యున్నారు. మీకు మేలుచేస్తారు.

209 మీరు సోదరుడు జూనియర్ జాక్సన్ కు దగ్గరగా యున్నట్లయితే, లేక దేశములో యున్న ఇతరులు, న్యూయార్క్ మరియు వివిధమైన స్థలములలో, వారు కూటములను కలిగియున్నారు. ఆరిజోనా, కాలిఫోర్నియా లో నున్న ఆ సంఘములను దర్శించండి. మీరు అక్కడ బయటయున్నట్లయితే, మళ్ళీ మీరు తిరిగి వస్తారని, ప్రభువైన యేసుని గూర్చి సంఘకాపరి మీకు సహాయ పడాలని మేము ప్రార్థిస్తాము.

210 యేసు నామమును నీతో తీసికొని వెళ్ళుము, అనుపాటను మనము పాడుచుండగా ప్రభువు మిమ్ములను దీవించునుగాక.

...యేసు నామమును నీతో,
శ్రమలో, దుఃఖములో యున్న బిడ్డా,
అది నీకు ఆదరణను, సంతోషముగా ఇచ్చును,

(నీవు ఎక్కడకు వెళుతున్నావు...? ఆయన నిన్ను మీదికి ఉంచును...?...)

...నీవు వెళ్ళుము.

ప్రశస్తమైన నామము (ప్రశస్తమైన నామము), ఓ ఎంత మధురము!
(ఓ ఎంత మాధుర్యము!)
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
ప్రశస్తమైన నామము. ఓ ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

211 ఈ రాత్రి సమాజముపైగా చుస్తూయుండగా, సోదరుడు ఇసల్ బీలర్ ను వెనుక చూస్తున్నాను, సోదరుడు పామర్, అనేకులను వెనుకచూస్తున్నాము, సోదరుడు

జె.టి., అనేక మంది సేవకులు చుట్టూ నిలబడి యున్నారు. సేవకులను చుట్టూ నిలబడియున్నారు, వారి పేరులను నేను పిలువలేను, మీలో ప్రతి ఒక్కరూ ఇక్కడ పైన ఉంటే బాగుంటుందని కోరుతాను, మీరందరూ సమాజమునకు సెలవిచ్చు ఏదైనా చేయండి, మీకు అర్థమైనదా? మీరు గ్రహిస్తారా? శెలవిచ్చి ఏదైనా చేయండి, ఒక క్రైస్తవ హృదయమును మీరు కలిగి యున్నారని నాకు తెలుసు. మనము ఎలాయున్నాము, మనమందరము ఏకముగా క్రీస్తుయేసులో ఒకే వ్యక్తియైయున్నాము.

212 ఇప్పుడు మనము పాడుచుండగా, మన సోదరుడు మార్టిన్ ప్రార్థన ద్వారా మనకు శెలవిచ్చుచుండగా, రెండవ వచనాన్ని గుర్తుంచుకొందాం, ఈయన సోదరుడు ఎర్ల్ మార్టిన్. ఆర్కాన్ సాస్ లేక మిస్సోరి నుండి వచ్చారని, రెండవ వచనాన్ని గుర్తించుకొందాము, [సోదరుడు ఎర్ల్ మార్టిన్ “మిస్సోరీ”—ఎడి]. నుండి వచ్చాడని నేను నమ్ముతాను, మిస్సోరి, తిన్నగా ఆర్కాన్ సాస్ మీదుగా, మిస్సోరీ మార్గము అక్కడ యున్నది అని చెపుతాడు, మిస్సోరి . వారు అక్కడ ఒక సంఘమును కలిగియున్నారు.

213 ఆ దిగువున మరొక సోదరుని నేను గమనించాను, నేను ఆయన పేరును, తలంచలేదు, బ్రీవర్. అతడు ఈ ఉదయమును. ఇక్కడ యున్నాడు. ఈ రాత్రికి అతడు ఇక్కడ యుంటాడని నేను ఊహిస్తాను. అవును, అతడు అక్కడ నిలబడియుండుట నేను చూస్తాను. సోదరుడు బ్రీవర్. అక్కడ నిలబడియుండుట నేను చూస్తాను. ఎన్నోసార్లు వచ్చి వారి సంఘములను ప్రతిష్టించటానికి నేను వాగ్దానము చేశాను. దేవుని సహాయమును బట్టి నేను రాగలిగితే ఒక రోజున నేను ఇక్కడకు వస్తాను.

ఇప్పుడు మనము తరువాత వచనమును పాడుచుండగా.

యేసు నామమున తలవంచుచున్నాము.
ఆయన పాదముల నొద్ద సాగిలపడదాము.
పరలోకములో రాజునకు మనము కిరీటము పెడదాము
మన ప్రయాణము పూర్తియైపోయినపుడు.

మరలా దానిని ఇప్పుడు పాడదాము.

యేసు నామమునకు తలవంచుచున్నాము,
ఆయన పాదముల నొద్ద సాగిలపడదాము,
పరలోకపు రాజునకు మనము కిరీటము పెడదాము,
మన ప్రయాణము పూర్తియై పోయినపుడు.

ప్రశస్తమైన నామము (ప్రశస్త నామము), ఓ ఎంత మధురము, (ఓ ఎంత మధురము!)
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
ప్రశస్త నామము, ఓ ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

ఓ, యేసు నామమును నీతో తీసుకొని వెళ్ళుము,
ప్రతి ఉరి నుండి ఒక కవచముగా; (ఇప్పుడు వినండి)
ఓ, శోధనలు నీ చుట్టూ తిరుగుచున్నప్పుడు, (నీవేమి చేయవలసియున్నావు?)
కేవలం ఆ యొక్క పరిశుద్ధ నామాన్ని ప్రార్థనలో ఊపిరి తీసుకో.

ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము !
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము!
భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము,

మన తలలను వంచుదాము.

> ఓ ప్రశస్తమైన నామము, ఓ ఎంత మధురము!
> భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము;
> ప్రశస్తమైన నామము (దానిలో బాప్తిస్మము పొందాము; దానిలో ప్రార్థిస్తాము), ఓ ఎంత మధురము!
> భూలోక నిరీక్షణ మరియు పరలోకపు ఆనందము.

మార్టిన్ సోదరుడా. [సోదరుడు మార్టిన్ ప్రార్థిస్తున్నాడు——ఎడి]

**ఒక ఆలోచించే మనిషి యొక్క వడపోత సాధనము** TEL65-0822E

(A Thinking Man's Filter)

ఈ వర్తమానమును 1965 సంవత్సరము, ఆగష్టు నెల, 22వ తేదీ ఆదివారము సాయంకాలమున, అమెరికా దేశములోని, ఇండియానా రాష్ట్రములోని, జఫర్సన్ విల్ పట్టణములో సహోదరుడు విల్లియం మారియన్ బ్రాన్హాం గారు ప్రసంగించియుండిరి. నోట పలికిన వర్తమానమును ముద్రించబడిన పుటలపైకి ఉన్నది ఉన్నట్లుగా బదిలీ చేయుటకు ప్రతి యొక్క ప్రయత్నము చేయబడినది. సవిస్తారముగా యున్న దీనిని ముద్రించి Voice Of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2018 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.

For more information or for other available material, please contact:

Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org